# తోడుగా ఉంటా- ప్రజాదర్బార్లో ఎమ్మెల్యే బొలిశెట్టి

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జులై 9:** ప్రజలకు ఏ కష్టం వచ్చినా ఏ సమయంలో అయినా తనను సంప్రదించవచ్చని వారి కష్టాల్లో తోడుగా ఉంటానని తాడేపల్లి గూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. తాడేపల్లిగూడెంలోని బొలిశెట్టి నివాసం వద్ద మంగళవారం ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలు, వార్డుల నుంచి భారీగా వచ్చిన ప్రజలు తమ సమస్యలు చెప్పు కున్నారు. వాటిని పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇవ్వడంతో పాటు త్వరలోనే గ్రామ గ్రామాన అధికారులతో సహా ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ప్రకటిం చారు. ఉదయం నుంచి సుమారు నాలుగు గంటల పాటు ఈ ప్రజా దర్బార్ తన ఇంటి ముందు ఉన్న చెట్ల కింద కూర్చుని ప్రజల సమస్యలు వింటూ వారికి హామీ లిస్తూ బొలిశెట్టి గడిపారు.



పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

# నిరుద్యోగ యువత జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలి



- జిల్లా జాయింట్ కలెక్టర్ నుపూర్ అజయ్

**అమలాపురం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్,జూలై 9:** తమ కాళ్లపై తాము నిలబడేందుకు వికాస సంస్థ ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ నుపూర్ అజయ్ నిరుద్యోగ యువతకు పిలుపు నిచ్చారు మంగళవారం స్థానిక కలెక్టరేట్లో వికాస ఆధ్వర్యంలో పలు కంపెనీలు ప్రతి నిధులతో జాబ్ మేళాను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి ప్రస్తుత మార్కెట్ అవసరాలకు తగ్గట్టుగా నైపుణ్యాలు దిశగా యువతను మార్చవ లసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు నిరుద్యోగ యువతి యువకుల జీవితాల్లో వెలుగు నింపుతూ ఆశాదీ పంగా వికాస సంస్థ నిలుస్తోందన్నారు ప్రతి ఒక్క నిరుద్యోగికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పనలో వికాస సంస్థ కీలక భూమిక పోషిస్తో%శీ%దన్నారు . కష్టపడే మనస్తత్వం ఉన్నప్పుడే నిరుద్యోగ యువ త ఆశించిన స్థాయికి చేరుకోగలరన్నారు ప్రతి ఒక్కరు ముందుగా ఒక ఫ్లాట్ ఫాం ఏర్పరచుకొని కష్టపడే తత్వంతో అంచెలంచెలుగా ఎదగాలని ఆమె సూచించారు. ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు చాలా ఎక్కువగా ఉన్నాయని వాటిని నిరుద్యోగ యువత అందిపుచ్చుకొని కష్టప డుతూ జీవి తంలో రాణించాలన్నారు. పదో తరగతి ఆపై ఉన్నత విద్యాభ్యాసం చేసి మధ్యలో చదువులు మానివేసిన నిరుద్యోగ యువతకు కమ్యూనికేషన్ స్కిల్స్ పై, ఉచిత శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి ఆయా కంపెనీలకు అవసరమైన ఉద్యోగాలకు ఎంపిక చేయాలని సూచించారు. వికాస సంస్థ నిరుద్యోగ యువత ఉద్యో గాల్లో నిలదొక్కు కోవడానికి ఎంతగానో శ్రమిస్తో%శీ%దని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నిరుద్యోగ యువత తమ కాళ్ళపై తాము నిలబడి జీవన ప్రమాణాలు మెరుగు పరుచు కోవాలని పిలుపు నిచ్చారు. అర్హత కలిగిన కంపెనీల్లో ఉద్యోగాలల నిలదొక్కుకునేందుకు వికాస సంస్థ కృషి చేస్తోందని ఆమె స్పష్టం చేశారు. ఉద్యోగ అవకాశాలు కల్పించడమే కాకుండా వారి యోగ క్షేమాలపై దృష్టి పెట్టిందన్నారు నైపుణ్య ఆధారిత విద్యే ప్రధానమని వృత్తి నైపుణ్యం

-4 లో

# నక్కా రామేశ్వరం మొగ పరిశీలించిన కలెక్టర్ .

**అల్లవరం/ అమలాపురం పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్, జూలై 9:** నక్కా రామేశ్వరం బీచ్ సముద్ర ముఖ ద్వారం వద్ద ఇసుక మేట వేయడంతో ముంపు నీరు సము ద్రంలోనికి వెళ్లక ప్రతి ఏడాది ఖరీఫ్ లో వరి పంటకు కోత దశలో నష్టం వాటిల్లుతో%శీ%దని ఈ యొక్క సమస్యను శాశ్వత ప్రాతి పదికన పరిష్కరించే దిశగా యోచన చేస్తామని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ పేర్కొన్నారు. మంగళ వా రం ఆయన కొమరగిరిపట్నం నుంచి బీచ్ మార్గం ద్వారా ట్రాక్టర్ పై పయనించి అధికారులతో నక్కా రామేశ్వరం మొగ్గ ప్రాంతం చేరుకొని బీచ్ పరిసరాలను ముంపు ప్రాంతాన్ని ఆయన పరిశీలిం చారు. ఈ సందర్భంగా స్థానిక రైతాంగం జిల్లా కలెక్టర్ వారికి ఈ ప్రాంత ముంపు బెడదను నివారించి తమ పంటలను ముంపు నుండి కాపాడుకునేందుకు వీలుగా పరిష్కార మార్గం చూపాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ప్రాంత భౌగోళిక పరిస్థితులు పై డ్రైనేజీ మరియు జల వనరుల శాఖ ఇంజనీర్ల ద్వారా సమ గ్రంగా అధ్యయనం చేసి ఈ ప్రాంత ముంపు బెడదకు శాశ్వత పరిష్కార మార్గం చూపడానికి జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సునీల్ కుమార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కృష్ణమోహన్, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఇళ్ల శేషగిరిరావు డ్రైనేజీ డి ఈ ఎంవి కిషోర్ స్థానిక ప్రజాప్రతి నిధు లు సత్తిరాజు రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు









## ఉప్పలపాడు సర్పంచ్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నెహ్రూ

**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 9:** స్థానిక రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఉప్పలపాడు గ్రామ సర్పంచ్ అడబాల రామాంజనేయులు పుట్టినరోజు వేడుకలు మురారి గ్రామ ఉపసర్పంచ్ జాస్తి వసంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ హాజరై కేక్ కట్ చేసి సర్పంచ్ ఆంజనేయులుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం జీనుమణి బాబు, బురి సత్తిబాబు, బస్వా చినబాబు, ఉండవల్లి తాతారావు, ఆళ్ల సతీష్, చలమల్ల నాని, పోతిరెడ్డి స్వామి, చాట్ల బాలాజీ, కరుణాకుల విష్ణు, కంద స్వామి, పోతుల నాగేశ్వరరావు, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదం నుండి బయటపడి విద్యార్థులు





-స్లాబ్ పెచ్చులు ఊడడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన

**కూనవరం,పెన్ పవర్,జూలై 9.** అల్లారుముద్దుగా పెంచుకున్న తమ పిల్లలను చదువు కోసం పాఠశాలకు తల్లిదండ్రులు పంపిస్తున్నారు. మండలంలోని పెద్దార్కుర్ పంచాయితీలోని బండారిగూడెం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలో క్లాసులు నడుస్తున్న తరుణంలో స్లాబ్ పెచ్చులు ఊడడం గమనార్హం. ప్రధానోపాధ్యాయురాలు కట్టం కుమారి పాటలు చెబుతున్న సమయంలో స్లాబ్ పెచ్చులు ఊడడం గమనించి విద్యార్థులను అక్కడనుండి లేపడంతో ప్రమాదం నుండి విద్యార్థులు బయటపడ్డారని అన్నారు. హఠాత్తుగా పాఠశాల భవనం స్లాబ్ పెచ్చులు ఊడి పెద్ద శబ్దం రావడంతో విద్యార్థులు మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు భయభ్రాంతులకు గురి అయ్యామనీ,పాఠశాల లోపల తరగతి గదిలోకి విద్యార్థులను కూర్చో పెట్టాలి అంటేనే భయం వేస్తోందని అన్నారు. అనంతరం ఆరు బయటనే విద్యార్థులకు పాఠాలు బోధించారు. ప్రభుత్వ అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని నూతన పాఠశాల భవనం మంజూరు చేయాలని అన్నారు. సంబంధిత అధికారులు ఇటువంటి సంఘటనలు పునరావతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. పాఠశాలకు పంపిస్తే మా పిల్లలకు ఏమవుతుందోనని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నామని అన్నారు. పాఠశాల భవనం చిన్నపాటి వర్షం కురిస్తే స్లాబ్ నుండి నీరు కారుతుందనీ గ్రామ పంచాయతీ సర్పంచ్ దృష్టి కి తీసుకొని వెళ్ళడంతో స్పందించి వి ఆర్ ఒ తో మాట్లాడి రెండు బరకాలు ఇవ్వడం జరిగిందని అన్నారు.

# మండలంలో అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభించిన ఎమ్మెల్యే సత్య ప్రభ.

**ఏలేశ్వరం, పెన్ పవర్, జూలై 9:** మండలంలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతిపాదు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ మంగళవారం ప్రారంభించారు. గత ఐదు సంవత్సరాలుగా ఏ అభివృద్ధికి నోచుకోని తిమ్మరాజు చెరువు ఆయకట్టు పంట కాలువలు పూడికతీత, లింగంపర్తి, భద్రవరం, సిరిపురం గ్రామాల్లో పంట కాలవలపై అక్విడేట్ల నిర్మాణ పనులను పూజలు చేసి టెంకాయ కొట్టి ఆమె ప్రారంభించారు. ఉచిత ఇసుక విధానం ను రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తీసుకొచ్చిన సందర్భంగా ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. ఎన్డీఏ కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఇసుక ట్రాక్టర్లు తో మండలంలో ర్యాలీ నిర్వహించారు. ఇసుక ట్రాక్టర్ల ర్యాలీని నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ వరుపుల తమ్మయ్యబాబు, బీజేపీ నియోజకవర్గ బాధ్యులు గంటా బాలు దొరలతో కలిసి ఎమ్మెల్యే సత్య ప్రభ జెండా ఊపి ప్రారంభించారు. ఏలేశ్వరం నుండి లింగంపర్తి మీదుగా ర్యాలీ ఏలేశ్వరం మండలం లో కొనసాగింది.





-4 లో

# నిరుద్యోగ యువత జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలి

- 3 పేజి తరువాయి

ఉపాధికి మార్గమని తెలిపారు ప్రైవేట్ సెక్టార్లో కష్టపడి పని చేస్తే మంచి గుర్తింపుతో రాణించవ చ్చునని ,నేటి పోటీ ప్రపంచంలో నిరుద్యోగ యువత రాణించేలా ప్రతిభ సామర్థ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. ఉద్యోగాలు పొందేందుకు అవసరమైన సాంకేతికతను ముందుగానే అలవర్చుకుంటే మంచి ఉద్యోగ అవకాశా లు పొందవచ్చునని యువతకు సూచిం చారు చదువుకోవాలనే ఆశక్తి ఉన్న, తండ్రి సంపాదన సరిపోక ,ఆర్థిక పరిస్థి తులు అనుకూలించక మధ్యలో చదువులు మానేసిన నిరుద్యోగ యువత ప్రగతి కోసం నైపుణ్యా భివృద్ధి సంస్థ ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా పాటు పడుతోందన్నారు. ఒకవైపు ఉద్యోగాలు అవసరం ,మరోవైపు తగిన అభ్యర్థులు దొరక్క కార్పొరేట్ సంస్థలు సతమత మవుతున్నాయని, ఈ రెంటినీ బేరీజు వేసి ,నేటి ఆధునిక కార్పొరేట్ అవసరాలకు తగిన విధంగా నిరుద్యోగ యువతకు శిక్షణ ఇచ్చి ఉద్యోగావకాశాలు కల్పించడం జరుగుతుందనన్నారు. తద్వారా ఈ శిక్షణలు ఉద్యోగ, స్వయం ఉపాధి అవకాశాలకు ఆలంబనగా మార తాయన్నారు. డిఆర్ఓ ఎం వెంకటే శ్వర్లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కష్టపడి ఒక ప్లాట్ పారాన్ని మొదటగా వచ్చిన ఉద్యోగం ద్వారా ఏర్పర్చుకొని కష్టపడే మనస్తత్వం తో పని చేసి జీవితంలో రాణించాల న్నారు ఏ ఉద్యోగానికైనా భావ వ్యక్తీకరణ, కంప్యూటర్ పరిజ్ఞానం, భాషా పరిజ్ఞానం కమ్యూనికేషన్ స్కిల్స్ చాలా అవసరమని వివిధ ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు ఉన్నప్పటికీ తగిన నైపుణ్యాలు, భాషా పరిజ్ఞానం భావవ్యక్తీ కరణ, కనీస కంప్యూటర్ పరిజ్ఞానం లేకపోతే ఏ సంస్థ కూడా ఉద్యోగం లోనికి తీసుకోదన్నారు, కావున నిరుద్యోగ యువత నైపుణ్యాలకు పదును పెట్టి ఉద్యోగావకాశాలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వికాస జిల్లా మేనేజర్ జి రమేష్ కంపెనీల మానవ వనరుల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మండలంలో అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభించిన ఎమ్మెల్యే సత్య ప్రభ.

- 3 పేజి తరువాయి

అనంతరం ఎమ్మెల్యే సత్య ప్రభ, జనసేన నాయకుడు తమ్మయ్య బాబు లు మీడియా తో మాట్లాడుతూ జి. ఓ నెంబర్ 43 ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక విధానం తీసుకు రావడము చాలా సంతోషం గా ఉంది అన్నారు..ఉచిత ఇసుక పాలసీని అమలు చేస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు కీ నియోజకవర్గ ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలిపారు.ఎన్నికలలో ఇచ్చిన హామీ ని నెల రోజులలోపే అమలు చేయడం అంటే పేదల పట్ల ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నకు ఉన్న ఆలోచన లకి నిదర్శనం అన్నారు..గత అయిదేళ్ల కాలంలో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఇదే ఇసుకను అమ్ముకొని 50 వేల కోట్ల రూపాయలు దోచుకొంది అన్నారు.వైస్సార్సీపీ దోపిడీ కారణం గా నిర్మాణ రంగం గత అయిదేళ్ల కాలంలో కుదేలు అయ్యింది అన్నారు. భవన నిర్మాణ కార్మికులు అర్ధాకలితో అలమటించిపోయారన్నారు.వారి దోపిడీ చూసి, పేదలు ఇసుక కొరత తో పడిన ఇబ్బందులు చూసి ఉచితంగా ఇసుక ఇవ్వాలి అని చంద్రబాబు నిర్ణయం తీసుకొన్నారు అన్నారు.ఈ కార్యక్రమాలలో జనసేననియోజకవర్గ ఇంచార్జ్ వరుపుల తమ్మయ్య బాబు, ఎంపీపీ ఎంపీపీ ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి, పెంటకోట మోహన్, టిడిపి నాయకులు ఎస్ వి జి సుబ్బరాజు, చిక్కాల లక్ష్మణరావు ,మూది నారాయణస్వామి, బొదిరెడ్డి గోపాలకృష్ణ, అలమండ చలమయ్య, ఎండ కుండి నాగబాబు, బీజేపీ నాయకుడు గంటా బాలు దొర, భవన నిర్మాణ కార్మికులు, రైతులు, జనసేన, టిడిపి, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి



**గండేపల్లి, పెన్ పవర్, జూలై 9 :** చెడు వ్యసనాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని గండేపల్లి ఎస్సై రామకృష్ణ అన్నారు. మంగళవారం పెద్దాపురం జిల్లా జడ్జి ఉత్తర్వులు మేరకు సూరంపాలెం ప్రగతి ఇంజనీరింగ్ కాలేజ్ విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్సై రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు హెల్మెట్లు వాడాలని సూచించారు. గంజాయి డ్రగ్స్ వంటి వాటి జోలికి పోరాదని జీవితాలు పాడు చేసుకోవద్దని విద్యార్థులకు వివరించారు.

## చిరుధాన్యాల సాగు విస్తీర్ణం పెంచాలి



**గండేపల్లి, పెన్ పవర్, జూలై 9 :** గండేపల్లి మండలం గోపాలపురం గ్రామంలో మంగళవారం మండల వ్యవసాయ అధికారి సద్గురుమూర్తి ఆధ్వర్యంలో చిరుధాన్యాలు సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం చిరుధాన్యాలు సాగు విస్తీర్ణం పెంచాలని ప్రభుత్వం సంకల్పించింది అని దీనికీ గాను 50 శాతం రాయితీ పై విత్తనాలు అందజేసి, సాగు మెలకువలు పాటించేలా చూసి మళ్ళీ ప్రభుత్వం కొనుగోలు చేసే భరోసా ఇస్తోందని కావున మెరక మరియు మూడు సంవత్సరాల వయసు లోపు పామాయిల్ తోటలలో రాగులు, కొర్రలు మొదలగు చిరుధాన్యాలు సాగుచేసి అధిక ఫలసాయం పొందాలని తెలిపారు. అలాగే అర్హులైన ప్రతి కౌలు రైతు కౌలు కార్డు పొంది ప్రభుత్వం రైతులకు అందించే సంక్షేమ పథకాలు ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామాంజనేయులు, వివిఎ అలీషా, విహెచ్ఏ కనకయ్య మరియు రైతులు పాల్గొన్నారు.

## మల్లేపల్లిలో అన్నదానం



**గండేపల్లి, పెన్ పవర్, జూలై 9 :** మండలంలో మల్లేపల్లి గ్రామం జాతీయ రహదారి పక్కన వెలసిన అభయ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద మంగళవారం గ్రామానికి చెందిన భక్తులు ఎన్ దుర్గయ్య కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామం నుంచి భారీ సంఖ్యలో భక్తులు హాజరై స్వామి వారిని దర్శించుకుని అన్న ప్రసాదాలు స్వీకరించారు. ప్రతి మంగళవారం ఆలయం వద్ద అన్నదానం ఏర్పాటు చేస్తామని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు.


## చియ్యవరం పంచాయతీ లో విద్యార్థిని,విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేసిన బొజ్జల రిషితా రెడ్డి.





**పెన్ పవర్ - తొట్టంబేడు,జూలై 09.** తొట్టంబేడు మండలం చియ్యవరం గ్రామ పంచాయతీలో చియ్యవరం యువత స్వచ్ఛందంగా వారి సొంత ఖర్చులతో హైస్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు, అంగన్వాడీ పిల్లలకు పుస్తకాలు, పెన్సిల్లు,పెన్నులు బొజ్జల రిషితారెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేసారు. మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళీ నాయుడు ఆధ్యర్యంలో గ్రామ నాయకులు, మహిళలు, మండల నాయకులు కర్పూర హారతులతో బొజ్జల రిషితా రెడ్డి కి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆంజనేయ స్వామి గుడిలో పూజలు చేసి ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది,అంగన్వాడీ సిబ్బంది దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం రీషితారెడ్డి మాట్లాడుతూ విద్యా సామాగ్రి అందజేసిన చియ్యవరం యువతకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళీ నాయుడు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు చింతపట్ల భాస్కర్ నాయుడు, మాజీ వైస్ ఎంపీపీ చంద్రారెడ్డి, మాజీ ఎంపీటీసీ రామయ్య, మాజీ పాల సొసైటీ చైర్మన్ రావిళ్ళ మునిరాజా నాయుడు, తిరుపతి పార్లమెంటు అధికార ప్రతినిధి చెన్ను రాఘవులు యాదవ్, ఎస్సీ సెల్ నాయకులు సాలి రాజా, బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు కృష్ణయ్య, జనసేన పార్టీ అధ్యక్షులు విజయ్ భాస్కర్, శంకరయ్య, వెంకటేష్, నరసింహులు, బాలాజీ, దామోదరం, వేమాలయ్య తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బయలు వీరభద్రస్వామి కి ప్రదోషకాల అభిషేకం



**శ్రీశైలం, పెన్ పవర్, జులై 09:** లోకకల్యాణం కోసం శ్రీశైల దేవస్థానం మంగళవారం సాయంకాలం శ్రీశైలక్షేత్ర పాలకుడైన శ్రీ బయలు వీరభద్రస్వామి కి విశేషపూజలను జరిపించింది.

ప్రతీ మంగళవారం మరియు అమావాస్య రోజులలో బయలు వీరభద్రస్వామి కి ఈ విశేష అభిషేకం, అర్చనలు నిర్వహించబడుతున్నాయి.

బయలు వీరభద్రస్వామి వారు శివభక్తగణాలకు అధిపతి. అదే విధంగా శ్రీశైలక్షేత్రపాలకుడుగా క్షేత్రానికి ప్రారంభంలో ఆరుబయట ఉండి, ఎటువంటి ఆచ్ఛాదన, ఆలయం లేకుండగా బయలుగా దర్శనమిస్తాడు కనుక ఆయనకు బయలు వీరభద్రస్వామి అని పేరు వచ్చింది. ప్రసన్నవదనంతో కిరీట ముకుటాన్ని కలిగి దశభుజుడైన స్వామివారు పది చేతులలో వివిధ ఆయుధాలతో దర్శనమిస్తాడు. స్వామివారికి క్రిందివైపులో కుడివైపున దక్షుడు, ఎడమవైపున భద్రకాళి దర్శనమిస్తారు.

ఈ స్వామిని దర్శించినంత మాత్రానే ఎంతటి క్లిష్ట సమస్యలైనా తొలిగిపోతాయని, వ్యాధులు నశించి ఆయురారోగ్యాలు చేకూరుతాయని ప్రసిద్ధి.

ముఖ్యంగా ఆగమ సంప్రదాయంలో క్షేత్రపాలక పూజకు చాలా విశేషస్థానం ఉంది. క్షేత్ర పాలకుడు పూజలు చేయడం వలన ఆ క్షేత్రంలో ఉన్నటువంటి భక్తులు ఎటువంటి భయబాధలు లేకుండా సుఖసంతోషాలతో ఉంటారు.

మంగళవారం, ఆదివారం మరియు అమావాస్య రోజులలో చేసే వీరభద్రపూజ అనేక ఫలితాలు ఇస్తుందని ఆగమశాస్త్రాలు చెబుతున్నాయి. ఈ స్వామిపూజతో సకలగ్రహ ఆరిష్టదోషాలు, దుష్టగ్రహపీడలు తొలగిపోతాయి. అదేవిధంగా సంతానం, ఐశ్వర్యం మొదలైన అనేక శుభఫలితాలు చేకూరుతాయి.

ఈ పూజాదికాలలో పంచామృతాలతోనూ, బిల్వోదకం, కుంకుమోదకం, హరిద్రోదకం, భస్మోదకం, గంధోదకం, పుష్పోదకం, శుద్ధజలాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించారు.

## నందీశ్వర స్వామి కి విశేష పూజలు



**శ్రీశైలం, పెన్ పవర్, జులై 09:** లోక కల్యాణం కోసం శ్రీశైల దేవస్థానం మంగళవారం ఆలయప్రాంగణంలోని నందీశ్వర స్వామికి (శనగల బసవన్న స్వామివారికి) విశేషార్చనలను నిర్వహించింది.

ప్రతి మంగళవారం మరియు త్రయోదశి రోజున దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది. ప్రదోష కాలంలో అనగా సాయం సంధ్యా సమయంలో ఈ విశేషపూజలు నిర్వహించడం జరుగుతోంది.

ఈ విశేషార్చనలో ముందుగా లోక క్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతి , సౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాల మరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండితులు సంకల్పాన్ని చెప్పడం జరుగింది.

అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతి పూజను జరిపించిన తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ, ఫలోదకాలతో హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, భస్మోదకం, రుద్రాక్షోదకం, బిల్వోదకం, పుష్పోదకం, సువర్ణోదకం మరియు మల్లికా గుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహించారు. తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించి, వృషభసూక్తం మొదలైన వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా ఈ విశేషాభిషేకాన్ని చేయడం జరుగింది. తరువాత నందీశ్వరస్వామి కి నూతన వస్త్ర సమర్పణ, విశేష పుష్పార్చనలను చేశారు. అనంతరం నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరుగింది. చివరగా స్వామికి నివేదన సమర్పించారు.

## కార్మికులను బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్ లు రద్దు చేయాలి

### సిఐటియు అఖిల భారత ఉపాధ్యక్షురాలు జి. బేబిరాణి పిలుపు






**కాకినాడ.పెన్ పవర్ జూలై 9 :** కార్మికులను బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్ లు రద్దు చేయాలని, ఏ రంగంలో కార్మికులకైనా కనీస వేతనం 26,000 రూ. అమలు చేయాలని, కార్మిక హక్కుల సాధనకై సిఐటియు ను బలోపేతం చేసుకోవాలని సిఐటియు అఖిల భారత ఉపాధ్యక్షురాలు జి. బేబిరాణి పిలుపు ఇచ్చారు.

మంగళవారం మధ్యాహ్నం కాకినాడ యుటిఎఫ్ హెూం లో సిఐటియు నగర విస్తృత సమావేశం జరిగింది. పలివెల వీరబాబు, ఎంకె జ్యోతి, భారతి లు అధ్యక్షవర్గంగా వ్యవహరించిన ఈ సమావేశంలో బేబిరాణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్మిక హక్కుల విషయంలో కేంద్ర ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తూ , నిరంతరం కార్పొరేట్ ల కొమ్ము కాస్తోందని దుయ్యబట్టారు. రాష్ట్రంలో నూతనంగా అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం కనీస వేతనాలు సవరించి కార్మికులకు న్యాయం చేయాలన్నారు. స్కీం వర్కర్స్ వంటి చిరుద్యోగులపై రాజకీయ వేధింపులు అరికట్టాలన్నారు. నగరంలో కొత్త రంగాలకు విస్తరించి సిఐటియు ను బలోపేతం చేసుకోవాలని పిలుపు ఇచ్చారు.

ఏ.పి.ఎం.ఎస్.ఆర్.యు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.వెంకట్రావు, పెన్షనర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. సత్తిరాజు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, అంగన్వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ. చంద్రావతి, ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు నర్ల ఈశ్వరి లు ప్రసంగిస్తూ ఐక్య ఉద్యమాల ప్రాధాన్యత తెలియచేసారు.

ముందుగా దుంపల ప్రసాద్ సంతాప తీర్మానం ప్రవేశపెట్టగా సభ్యులంతా అమరవీరులకు నివాళులు అర్పించారు.

నగర అధ్యక్షుడు పలివెల వీరబాబు మాట్లాడుతూ నగరంలో సిఐటియు పని విధానం, అనుబంధ సంఘాల కార్యాచరణ, భవిష్యత్తు కర్తవ్యాలు పై రిపోర్ట్ ప్రవేశ పెట్టారు. దీనిపై వివిధ సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ నగరంలో సిఐటియు మరిన్ని సంఘాలకు విస్తరించాలని ఆకాంక్షించారు.

## డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ సూచన పట్ల పర్యావరణ మిత్రులు సర్వత్రా హర్షం






**గండేపల్లి, పెన్ పవర్, జూలై 9 :** మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ జాతీయ పర్యావరణ మిత్ర అవార్డు గ్రహీత శ్రీ శారదా రామకృష్ణ సేవా సమితి అధ్యక్షుడు తోటకూర గంగాధర్ పవన్ కళ్యాణ్ తన వినూత్న ఆలోచనలతో ప్రభుత్వ పాలనలో పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ చొరవచూపడం ఆనందదాయకం అభినందనీయం అని అన్నారు. ఈ సందర్భంగా నిన్న అమరావతిలో వినాయక చవితి పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర ప్రజలకు కీలక సూచన చేశారు. పర్యావరణ హితంగా వినాయక చవితి నిర్వహించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. వినాయక చవితిని మట్టి వినాయకులే పూజించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు ఆయన సూచించారు. ప్లాస్టిక్ వస్తువుల వినియోగం తగ్గించేలా అవగాహన కల్పించాలని కోరారు. కాగా పిఠాపురంలో మట్టి వినాయకుని విగ్రహాలతో పూజలు జరిపేలా ఏర్పాటు చేయాలని పవన్ నిర్ణయించారు. అయితే తమ సమితి ఆధ్వర్యంలో గత 2 దశాబ్దాలుగా మట్టి వినాయక ప్రతిమలు పంచుతూ ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాలను ప్లకార్డులతో ర్యాలీ లు నిర్వహించి, కరపత్రాలను పంచడం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.ప్రభుత్వం ఈ విషయమై దృష్టి సారిస్తే తప్పక మెరుగైన ఫలితం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.పర్యావరణ ప్రేమికులంతా ప్రభుత్వ అధికారులకు సహకరించి అందరూ "మన వేడుకలు ఉత్సవాల్లో పర్యావరణ హిత వస్తువులను వాడడం మేలు. వినాయక చవితి వేడుకల్లోనూ మట్టి గణపతిని పూజిస్తే పర్యావరణానికి ప్రయోజనం. అనే విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని కోరారు.వినాయక చవిత సమీపిస్తోంది. సెప్టెంబర్ 7న పండుగ జరగనుంది. ఇప్పటి నుండి పర్యావరణ పరిరక్షణకు అడుగులు పడాలని పిలుపునిచ్చారు. పవన్ కళ్యాణ్ గారి పిలుపుతో ఆంధ్రప్రదేశ్ ప్రజలు రాబోవు వినాయక చవితి పర్యావరణ హితంగా జరుపుకుంటారనే నమ్మకం ఏర్పడిందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఆదిత్య యూనివర్సిటీ గ్రంథాలయ అధికారులు కె. అశోక్ కుమార్, సమితి సభ్యులుపి. సత్యనారాయణ రెడ్డి, జి. ప్రకాశరావు, పున్నం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడలో జరిగే ఫోటో ఎక్స్ పో విజయవంతం చేయండి



**అనపర్తి,పెన్ పవర్,జులై 9.**ఆగస్ట్ నెల 3, 4 తారీఖుల్లో కాకినాడలో జరిగే ఫోటో ఫిన ఫోటో ఎగ్జిబిషన్ ను విజయవంతం చేయాలని అనపర్తి ఫోటో అసోసియేషన్ ప్రెసిడెంట్ రెడ్డి గోపాలకృష్ణ తెలిపారు.అనపర్తి స్థానిక కళావేదిక వద్ద కాకినాడ ఫోటో ఫీన మెగా ఎక్స్ పో నిర్వాహకులు అనపర్తి యూనియన్ సభ్యులతో కలిసి ఫోటోఫిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ గోపి మాట్లాడుతూ నూతన టెక్నాలజీకి సంబంధించిన అత్యాధునిక కెమెరాలు, ఫోటో స్టూడియోలకు అవసరమైన పరికరాలు అక్కడ అందుబాటులో ఉంచేందుకు స్టాల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఫోటోగ్రఫీలో నిష్ణాతులైన వారిచే తరగతులు నిర్వహణ జరుగుతాయన్నారు. రాష్ట్రస్థాయి అనుబంధ సంస్థలు, లేటెస్ట్ మిక్సింగ్ సంస్థలు నిర్వహణలో భాగం పంచుకుంటున్నారన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని రెడ్డి గోపాలకృష్ణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఫోటో ఫీన నిర్వాహకులు అనపర్తి యూనియన్ సభ్యులు నల్లమిల్లి గోపికృష్ణారెడ్డి, మట్టపర్తి మురళీకృష్ణ, సందీప్, ఇమామ్. శ్రీను, షేక్ సలీం. ఏ రమేష్ పాల్గొన్నారు సభ్యులందరూ ఎక్స్ పో ను విజయవంతం చేయాలని కోరారు.

## మొక్కుబడులు చెల్లించుకున్న ఎమ్మెల్యే నల్లమిల్లి..





**అనపర్తి,పెన్ పవర్,జూలై 9.**అసెంబ్లీ అభ్యర్థిత్వంపై సందిగ్ధత తొలగాలని గెలుపు రామకృష్ణారెడ్డి వశం కావాలని అనపర్తి మండలం రామవరం అనపర్తి గ్రామాలకు చెందిన భక్తులు మొక్కుకున్న మొక్కుబడులను అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మంగళవారం ఆయా ఆలయాలకు వెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు.
అనపర్తి మండలం కుతుకులూరులో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో గుడిమెట్ల శ్రీనివాసరెడ్డి 108 కొబ్బరికాయల మొక్కు ను శ్రీనివాసరెడ్డితో కలిసి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకుని రామకృష్ణారెడ్డి మొక్కుబడి చెల్లించుకున్నారు.
అనపర్తిలో శ్రీ బగళాముఖి అమ్మ వారి దేవస్థానంలో అన్నసమారాధన సందర్భంగా మరియు అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఘన విజయం సాధించడంతో బాబా మణికంఠ కొబ్బరికాయల మొక్కు మొక్కుకున్నారు. బాబా మణికంఠతో కలిసి శ్రీ బగళాముఖి అమ్మ వారిని దర్శించుకుని రామకృష్ణారెడ్డి
మొక్కుబడి చెల్లించుకున్నారు.
ఈ కార్యక్రమంలో అనపర్తి టౌన్ ఎన్డీఏ నాయకులు పాల్గొన్నారు.

## వారాహి అమ్మవారి చూపు ప్రజలపై ఉంటుంది



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జులై 9:** రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వారాహి దీక్ష పూర్తి చేసుకుని ప్రజల సమస్యలకు పరిష్కారం వెతికే దిశగా పనిచేస్తున్నారని అమ్మవారి చల్లని చూపు ప్రజలపై తప్పకుండా ఉంటుందని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నా రు. స్థానిక వానపల్లి గూడెం లో వారాహి అమ్మవారి ఆలయం వద్ద మంగళవారం ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి కృపాకటాక్షాలు నియోజకవర్గ ప్రజలపై కూడా ఉండాలని ఆకాంక్షించారు.

# ఆదిత్య విద్యార్థుల హవా



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జులై 9:**స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలలో టెక్ మహీంద్రా ప్రాంగణ నియామకాలు జరిగాయని ప్రిన్సిపాల్ లక్ష్మీ సరోజ తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లాలోని తాడేపల్లిగూడెం, పాలకొల్లు, భీమవరం, ఏలూరు కళాశాలల నుండి సుమారు 200 మంది విద్యార్థులు ఇందులో పాల్గొన్నారు. ఈ డ్రైవ్ లో టెక్ మహీంద్రా కు చెందిన నలుగురు హెచ్ఆర్ లు పాల్గొన్నారు. విద్యార్థులకు
వివిధ రంగాలకు చెందిన సబ్జెక్టులపై ఇంటర్వ్యూ నిర్వహించారు. ఇందులో 50 మంది విద్యార్థులను ఎంపిక చేసుకున్నారు. బుధవారం కూడా వివిధ ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని హెచ్ ఆర్ లు తెలిపారని ప్రిన్సిపాల్ సరోజ చెప్పారు. పటిష్టమై న విద్యా ప్రణాళికలో భాగంగా తాము అందించే సాఫ్ట్ స్కిల్స్, సి ఆర్ టి శిక్షణ, కోడింగ్ లో సర్టిఫికేషన్స్ వల్ల తమ విద్యార్థులు ఈ పోటీ ప్రపంచంలో ఇలాంటి ఉద్యోగ మాంద్య క్లిష్ట పరిస్థితులలో కూడా 500 పైగా ఉద్యోగాలు కైవశం చేసుకున్నారని ప్రిన్సిపాల్ చెప్పారు. ఆదిత్య అంటేనే ఉద్యోగాలని తమ విద్యార్థులు మరోసారి నిరూపించారని కళాశాల డైరెక్టర్ శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఆదిత్య విద్యాసంస్థలు ఛైర్మన్ శేషారెడ్డి, సెక్రటరీ సుగుణా రెడ్డి విద్యార్థినీ, విద్యార్థు లను అభినందించారు.

# జూనియర్ కళాశాలకు శాశ్వత భవనాలు తక్షణమే నిర్మించాలి..

- ఆదివాసి జేఏసీ, కొండ దొరల సంఘం డిమాండ్.



**దేవీపట్నం,పెన్ పవర్,జులై9:** మండలంలోని ఇందుకూరు గ్రామంలో శాశ్వత జూనియర్ కాలేజ్ భవనాలు నిర్మించాలని ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్, కొండ దొరల సంఘం జిల్లా నాయకులు యలగడ నాగేశ్వరరావు, డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తెల్లం శేఖర్,నాగేశ్వరరావు మాట్లాడుతూ దేవీపట్నం మండల పరిధిలో హిందూపూర్ గ్రామంలో ఉన్న దేవి పట్నం జూనియర్ కళాశాల విద్యార్థులు చదువుకునేందుకు శాశ్వత కొత్త భవనాలు నిర్మించాలని ప్రభుత్వ అధికారులకు, ప్రజాప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ శాశ్వత భవనాలు నిర్మించకపోవడంతో ప్రస్తుతం జడ్పీ హైస్కూల్ భవనాల్లో తరగతులు నిర్వహిస్తున్నారన్నారు. ఈ విషయంపై గత ప్రభుత్వ అధికారులకు, ప్రజాప్రతినిధులు దృష్టికి తీసుకు వెళ్లినప్పటికి దేవీపట్నం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు శాశ్వత భవనాలు నిర్మాణానికి స్థల సేకరణ జరిగినప్పటికీ ఎటువంటి మార్పు లేదన్నారు. కొత్తగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కూటమి రంపచోడవరం శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్, తక్షణమే స్పందించి కళాశాల విద్యార్థులు చదువుకునేందుకు శాశ్వత భవనాలు నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం జడ్పీ హైస్కూల్ కొత్త భవనంలో తరగతులు నిర్వహిస్తున్నప్పటికి ఈ కొత్త భవనానికి తలుపులు గాని కిటికీలు గాని మెస్ గాని లేకపోవడంతో కోతులు వస్తున్నాయని విద్యార్థులు తెలిపారన్నారు. కావున తక్షణమే అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి కొత్త భవనానికి కిటికీలు, తలుపులు, ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి దేవీపట్నం మండల అధ్యక్షులు, ఆదివాసి జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కారం రామన్న దొర, కోనపర్తి మూర్తి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జీలుగుమిల్లి ఎలక్ట్రికల్ ఏ ఈ గా నాగ శేషుడు



**జీలుగుమిల్లి, పెన్ పవర్ ,జూలై 9 :**మండల %శీ%లో ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటానని నూతన ఎలక్ట్రికల్ ఏఈ కె నాగశేషుడు తెలిపారు. మంగళవారం జీలుగుమిల్లి లో విద్యుత్ సబ్స్టేషన్ ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెదవేగి మండలం నుండి బదిలీపై జీలుగుమిల్లి వచ్చినట్లు ఆయన తెలిపారు రాచన్నగూడెం, పి రాజవరం విద్యుత్ సబ్స్టేషన్. కూడా ఆయన పరిశీలించారు. విద్యుత్ వినియోగదారులు రైతులు సకాలంలో బిల్లులు చెల్లించాలని కోరారు. పెండింగ్ బిల్లులు ఉంటే వెంటనే పరిష్కరించాలని సిబ్బందిని ఆదేశించారు .నాగ శేషుడికి విద్యుత్తు సిబ్బంది ఆహ్వానం పలికి అభినందనలు తెలిపారు

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీకాం జనరల్ కోర్సును కొనసాగించాలి.

- ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రవికుమార్.



**ఆలమూరు, పెన్ పవర్, జూలై 09:**రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న విద్యార్థులు డిగ్రీలో చేరుటకు డిగ్రీ ప్రవేశాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని,ఆ నోటిఫికేషన్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీకాం జనరల్ కోర్సును ఎత్తివేస్తున్నట్టు తీసుకున్న నిర్ణయాన్ని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ఏఐఎస్ఎఫ్ డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎంతోమంది పేద మధ్యతరగతి విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీకాం జనరల్ కోర్సును చదివేందుకు ఎదురు చూస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీకాం జనరల్ కోర్స్ తొలగిస్తున్నట్లు ప్రకటించగా ప్రైవేటు డిగ్రీ కళాశాలలో మాత్రం బీకాం జనరల్ కోర్సును కొనసాగిస్తున్నారన్నారు.అలా చేయడంవల్ల ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న డిగ్రీ కళాశాలలో విద్యార్థులు లేక మూతపడుతున్నటువంటి పరిస్థితి ఏర్పడిందని,ఈనెల 10వ తేదీ నుంచి డిగ్రీ ప్రవేశాలకు కౌన్సిలింగ్ జరుగుతున్న నేపథ్యంలో ఆన్లైన్లో రిజర్వేషన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీకాం జనరల్ కోర్స్ ఆప్షన్ కనిపియడంలేదని,ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో మాత్రం బీకాం జనరల్ కోర్స్ కనిపిస్తుందన్నారు. కావున దీనిపైన తక్షణమే రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్పందించి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కూడా బీకాం జనరల్ కోర్సును కొనసాగించాలని, ఈనెల 10వ తేదీ నుంచి కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రారంభమవుతున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కూడా బీకాం జనరల్ కోర్సు ఏర్పాటుచేయాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అండగా పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేస్తున్నామన్నారు.

# ఇసుక రీచలను ప్రారంభించిన మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ.

- జోగేశ్వరరావు.
- టన్ను ఇసుక 245 రూపాయలు, రవాణా చార్జీలు



**మండపేట.పెన్ పవర్. జూలై 9 :**మండపేట : ఎన్నికల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇచ్చిన హామీల మేరకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ హామీలను నెరవేరుస్తున్నారని మండపేట శాసన సభ్యులు వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. మండల కేంద్రం కపిలేశ్వరపురం , తాతపూడి గ్రామాల వద్ద ఉన్న ఇసుక స్టాక్ పాయింట్లు వద్ద నుండి వినియోగదారుల అవసరార్థం ఇసుకను సరఫ్రా చేసేందుకు చేపట్టిన కార్యక్రమంలో ఎం ఎల్ ఏ వేగుళ్ల జోగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యి ప్రారంభించారు. కేవలం టన్ను ఇసుక ధర 245 రూపాయలకు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఎటువంటి అక్రమాలకు తావు లేకుండా ఇసుక సరఫరా జరుగుతుందని ప్రభుత్వ నిబంధనలు పాటించి అందరూ ఇసుకను పట్టుకుని వెళ్లవచ్చునని తెలియజేశారు. రామచంద్రపురం ఆర్డీవో సుధాసాగర్ మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సచివాలయంలో నమోదు చేయించుకుని గూగుల్ పే ద్వారా గాని , ఆన్లైన్ లో గాని డబ్బులు చెల్లించి ఇసుక పట్టుకెళ్లవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజేశ్వరి , ఎం. పి. డి. ఓ. కొండలరావు , సర్పంచ్, సాకా శ్రీనివాస్ , తెలుగుదేశం , జనసేన పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గున్నారు

# జీలుగుమిల్లి ఎలక్ట్రికల్ ఏ ఈ గా నాగ శేషుడు



**జీలుగుమిల్లి, పెన్ పవర్ ,జూలై 9:**మండలంలో ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటానని నూతన ఎలక్ట్రికల్ ఏఈ కె నాగశేషుడు తెలిపారు. మంగళవారం జీలుగుమిల్లి లో విద్యుత్ సబ్స్టేషన్ ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెదవేగి మండలం నుండి బదిలీపై జీలుగుమిల్లి వచ్చినట్లు ఆయన తెలిపారు రాచన్నగూడెం, పి రాజవరం విద్యుత్ సబ్స్టేషన్. కూడా ఆయన పరిశీలించారు. విద్యుత్ వినియోగదారులు రైతులు సకాలంలో బిల్లులు చెల్లించాలని కోరారు. పెండింగ్ బిల్లులు ఉంటే వెంటనే%స్త్ర% పరిష్కరించాలని సిబ్బందిని ఆదేశించారు .నాగ శేషుడికి విద్యుత్తు సిబ్బంది ఆహ్వానం పలికి అభినందనలు తెలిపారు.

# వర్షాలకు నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు



**వై రామవరం/ అడ్డతీగల,పెన్ పవర్,జూలై 9 :** ఏజెన్సీలో కురుస్తున్న భారీ వర్షాలకు విద్యుత్ స్తంభాలు నేలకి ఒరగడంతో సరఫరాలో అంతరాయం ఏర్పడిందని సిబ్బంది తెలిపారు. అడ్డతీగల మండలం రాయపల్లి ఫీడర్ మెయిన్ బిట్ పరిధిలో ఉన్న దుప్పులపాలెం కొండపై సోమవారం కురిసిన వర్షానికి రెండు విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయని తెలిపారు. దానివల్ల 8 గ్రామాలకు సంబంధించి సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడిందని పేర్కొన్నారు. వర్షాన్ని కూడా లెక్కచేయకుండా విద్యుత్ సిబ్బంది కొండపై విద్యుత్ స్తంభాలు వేయడానికి ప్రయత్నించినా మంగళవారం సాయంత్రానికి పూర్తి కాలేదని తెలిపారు.వర్షాన్ని కూడా లెక్క చేయకుండా విద్యుత్ సిబ్బంది పడుతున్న శ్రమను పలువురు ప్రసంశిస్తున్నారు.

# నేడు ఆల్ ఇండియా డిమాండ్స్ డే

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మద్దతు

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జులై 9:**ఆల్ ఇండియా డిమాండ్స్ డేకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం సంపూర్ణ మద్దతు తెలిపింది. దేశంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం తన కార్పొరేట్లకు అనుకూలంగా, కార్మిక రైతాంగానికి వ్యతిరేకంగా దాడి సాగిస్తోందని తెలిపింది. ఈ విధానాల కు వ్యతిరేకంగా దేశవ్యా ప్తంగా కార్మికులు ఉద్యోగులు బుధవారం సిఐటియు సాగిస్తున్న ఆల్ ఇండియా డిమాండ్స్ డే ను ఈ సంఘం సంపూ ర్ణమైన మద్దతుని తెలిపింది. ఆ మేరకు సంఘ జిల్లా నాయకులు చింతకాయల బాబూ రావు, చిర్ల పుల్లారెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. గత పది ఏళ్లలో కార్పొరేట్లకు 17.4 లక్షల కోట్లు కట్టబెట్టిన బిజెపి, రైతాంగం వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఏ విధమైన చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. రైతు వ్యతిరేక చట్టాలను కేంద్రంలో బిజెపి తిరిగి అధికారంలోకి వచ్చిన వెంటనే ముందుకు తెస్తున్నదని , అమలుకు చూస్తుందని పేర్కొన్నారు. దీనిని సాగనివ్వరాదని దేశంలో ఉన్న కోట్లాదిమంది కార్మికులు దేశవ్యాప్తంగా అఖిలభారత డిమాండ్స్ డే ని నిర్వహిస్తున్నారని వివరించారు. సిఐటియు ఆధ్వర్యంలో జరుగుతున్న నిరసనలు డిమాండ్స్ డే కార్యక్రమంలో రైతులు వ్యవసాయ కార్మికులు కౌలు రైతులు పాల్గొనాలని బాబూరావు, పుల్లారెడ్డి కోరారు. కేంద్రంలో బిజెపి ఎన్డీఏ ప్రభుత్వం సంపూర్ణ మద్దతు లేకపోయిన ప్పటికీ రైతులు కార్మికులు వ్యవసాయ కార్మికులపై భారాలు మోపి కార్పొరేట్లకు దేశ సంపదని కట్టబెట్టాలని చూస్తున్నా రని వారు తెలిపారు. దేశంలో కార్మికులకు కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు అమలు జరపాలని, పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు . విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆలోచన కేంద్రం విరమించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# నేడు డయల్ యువర్ డిఎం

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జులై 9:**డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహిస్తున్నామని స్థానిక ఆర్టీసీ డిపో మేనేజర్ తెలిపారు. తాడేపల్లిగూ డెం, పరిసర ప్రాంత వాసులందరూ ఏపీఎస్ఆర్టీసీ తాడేపల్లిగూడెం డిపో అందిస్తున్న బస్ సర్వీసులు, కార్గో సర్వీసులు, యాత్ర సర్వీసులు,బస్ పాస్ లు మొదలైన వాటిపై తమ విలువైన సూచనలు, సలహాలు, ఫిర్యాదులు తెలియజేయాలని కోరారు. బుధవారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు ఈ కార్యక్రమాని నిర్వహిస్తామని, ప్రజలు తగిన సలహాలు సూచనలు 99 59 22 54 88 నెంబర్ కు ఫోన్ చేయాలని డిఎం కోరారు.

# అనుమానస్పద స్థితిలో ఒకరు మృతి

**మారేడుమిల్లి, పెన్ పవర్, జులై 9:-** మారేడుమిల్లి గ్రామం దొరలవీధీ కి చెందిన చంటిబాబు( 32 ) అనే వ్యక్తి అనుమాస్పద స్థితి లో మృతి చెందినట్లు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసారు. మారేడుమిల్లి మండలం సున్నంపాడు సమీపన కల్వర్టు వద్ద తుప్పల్లో చంటిబాబు మృతదేహం లభ్యమేంది. రోడ్డుపైన ద్విచక్ర వాహనం పడివుంది. సంఘటన స్థలాన్ని పరిశీలించగా ఏదేనా వాహనం డీ కోని వెళ్లిందా అనేకోణంలో దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు. మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలు వున్నారు. కొండపోడు వ్యవసాయం చేసుకుని జీవనం సాగిస్తున్నాడు. ఇతని స్వాగ్రమం రంపచోడవరం మండలం గాంధీ నగరం గ్రామం. చంటిబాబు మృతితో స్థానిక దొరల వీదీలో విషాదచయాలు అలముకున్నాయి. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రంపచోడవరం రిఫరల్ ఆసుపత్రి కి తరలించారు.జరిగిన సంఘటన పై మారేడుమిల్లి ఎస్. ఐ. రామునాయడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రకృతి స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నివారణపై అవగాహన.

ప్రకృతి స్వచ్ఛంద కోఆర్డినేటర్ కొమరం రాంబాబు.



**దేవీపట్నం,పెన్ పవర్,జూలై9:** మండలంలో విపరీతంగా పెరిగిన ప్లాస్టిక్ వినియోగంతో భావిత తరాలకు పెను ముప్పు వాటిల్లుతుందని ప్రకృతి స్వచ్ఛంధ కోఆర్డినేటర్ కొమరం రాంబాబు అన్నారు.దేవీపట్నం మండలంలో కచ్చులూరు పోలవరం ఆర్అండ్ఆర్ కాలనీలో మంగళవారం పర్యావరణ్ నెట్వర్క్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ,ప్లాస్టిక్ నివారణ కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్లు భూమిలో వేళ్ళ తరబడి కరిగిపోకుండా ఉండిపోతాయని,దీని వలన భూమికి నష్టం జరుగుతుందన్నారు.ప్లాస్టిక్ వ్యర్థలను పశువులు తిని అనారోగ్యం పాలవుతున్నాయన్నారు. క్రమంగా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించుకోవడం ద్వారా ప్లాస్టిక్ లేకుండా చేయవచ్చన్నారు. పర్యావరణానికి హాని చేసే ప్లాస్టిక్పై చైతన్యం చెంది, ప్లాస్టిక్ వాడవద్దన్నారు.ఈ కార్యక్రమంలో పోలవరం ఆర్అండ్ఆర్ కాలనీకి చెందిన మహిళలు పాల్గొన్నారు.

# సెల్ ఫోన్లతో కాలక్షేపం మానండి...





- వచ్చిన పేషెంట్ ను ఆదరించండి...
- పిహెచ్సి ని సందర్శించిన ఎమ్మెల్యే నల్లమిల్లి...

**అనపర్తి,పెన్ పవర్,జూలై 9.**రోగార్దులై వచ్చిన ప్రజలను విస్మరించి సెల్ ఫోన్లకు అంకితం అయిపోతున్న వైద్య సిబ్బందిలో మార్పులు రావాలని లేకపోతే భవిష్యత్తులో ఇబ్బందులు ఎదుర్కొంటారని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి వైద్య సిబ్బందిని హెచ్చరించారు. అనపర్తి మండలం తన స్వగ్రామమైన రామవరం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్పిటల్ కి వెళ్లిన రామకృష్ణారెడ్డిని ఆసుపత్రి వైద్యురాలు సుమతి దేవి స్వాగతం పలికి వైద్య, వైద్యేతర సిబ్బంది సిబ్బందిని పరిచయం చేశారు. వారితో మాట్లాడుతూ మీలో కొంతమంది డ్యూటీ సమయంలో సెల్ ఫోన్లతోనే కాలక్షేపం చేస్తున్నారని వచ్చిన పేషెంట్ ను కనీసం పట్టించుకోవడంలేదని ఆరోపణలు ఉన్నాయని అవి మానుకొని బాధలతో వచ్చిన పేషంట్లను ఆదరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మీ ప్రైవేట్, ప్రత్యేక పనులను పక్కనపెట్టి వారి బాధలను తీర్చే కార్యక్రమం చేపట్టాలని హెచ్చరించారు. అనంతరం ఆసుపత్రిలోని వివిధ విభాగాలను ఆయన పరిశీలించారు. డాక్టర్ సుమతి దేవి మాట్లాడుతూ నీటి వసతులను కూడా కల్పించలేదని దీనికోసం బయట నుంచి తెచ్చుకోవాల్సి వస్తుందని, మందులు దాచేందుకు గది కూడా లేదని, సిబ్బందికి, వచ్చిన ప్రజలకు సదుపాయాల కల్పన కోసం ఇబ్బందులు పడుతున్నామని వీటిని దృష్టిలో పెట్టుకుని మాకు వసతులు ఏర్పాటు చేయాల్సిందిగా వైద్యురాలు ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డికి విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తన తండ్రిగారైన మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి మూలారెడ్డి గారి హయాంలో పీహెచ్సీ భవన నిర్మాణం చేయడం జరిగిందని ఆ నిర్మాణానికి వంకలు పెడుతూ దానిని కూలగొట్టి ఈ భవనాన్ని నిర్మించారన్నారు. ఆధునిక టెక్నాలజీతో నిర్మించామని చెప్పుకుంటున్న ఈ భవనంలో వసతులు లేవంటూ వైద్యులే ఫిర్యాదు చేస్తున్నారనన్నారు. వైద్యుడే ఎమ్మెల్యే అయ్యుండి ఆసుపత్రికి ఏ విధమైన వసతులు కావాలో కనీస అవగాహన లేకుండా ఈ భవనాన్ని నిర్మించడం వెనుక వాళ్ళ ఉద్దేశాలు వ్యక్తం అవుతున్నాయి అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఏమేమి వసతులు కావాలో వాటిని సమకూర్చేందుకు తాను కృషి చేస్తానని వైద్యులకు హామీ ఇచ్చారు. ఆయన వెంట కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పోలవరం నిర్వాసితులకు పట్టుసీమ ప్రాజెక్ట్ తరహా పరిహారం చెల్లించాలి. సిపిఎం



**చింతూరు, పెన్ పవర్, జులై 9:** పోలవరం ఇందిరా సాగర్ ప్రాజెక్ట్ సర్వం కోల్పోతున్న నిర్వాసితులకు పరిహారం పునరావసం పట్టుసీమ ప్రాజెక్టు నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించిన విధంగా చెల్లించాలని సిపిఎం మండల కార్యదర్శి సీసం సురేష్ డిమాండ్ చేశారు, చింతూరులో జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి సీసం సురేష్ మాట్లాడుతూ పోలవరం నిర్వాసితులకు రిహాబిటేషన్, పరిహారం చెల్లించడంలో ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తున్నాయని పోలవరం ప్రాజెక్టు ప్రారంభమై 20 ఏళ్లు దాటిన ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రభుత్వాలు త్వరితి గతిన పూర్తి చేస్తామంటూ ప్రకటనలు చేస్తున్నాయే కానీ సర్వం కోల్పోతున్న నిర్వాసితులు పట్ల పరిహారం చెల్లించడంలో శ్రద్ధ పెట్టడం లేదని అన్నారు 2014 భూ సేకరణ చట్టం ప్రకారంగా నిర్వాసితులకు పరిహారం అందించాలని మన రాష్ట్ర ముఖ్యమంత్రి గారు పట్టు సీమ నిర్వాసితులకు పరిహారం చెల్లించే సందర్భంలో ఎకరాకు ఆనాడు 20 లక్షల రూపాయలు చెల్లించిన ఘటన ఉన్నాయని నిర్వాసితులకు భూసేకరణ చట్టం అమలుతో పాటుగా న్యాయమైన పరిహారాన్ని అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని భూములకు పరిహారం ఇవ్వాలని అన్నారు అంతేకాకుండా నిర్వాసితులు తరలి నాటికి 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి పరిహారం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని భూమిలేని నిరుపేదలకు న్యాయం చేయాలని పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో పాటుగా పరిహారం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు తీసుకువచ్చి నిర్వాసితులకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు ఈ సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు పల్లపు వెంకట్, మండల నాయకులు పోడియం లక్ష్మణ్, కారం సుబ్బారావు, సవలం నారాయణ, బాడిస శేషు, దిలీప్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పెండ్యాల అచ్చిబాబుని కలిసిన యువగళం నాయకులు



**కొవ్వూరు, పెన్ పవర్, జులై 9:**కొవ్వూరు నియోజకవర్గంలో ఎన్డీఏ కూటమి విజయం సాధిస్తే తిరుపతి వస్తామని కొవ్వూరు నియోజకవర్గ యువగళం నాయకులు మొక్కుకున్నారు. తిరుపతిలో శ్రీవారి మొక్కు తీర్చుకొని ప్రముఖ పారిశ్రామిక వేత్త, కొవ్వూరు నియోజకవర్గ సీనియర్ టీడీపీ నాయకులు పెండ్యాల అచ్చిబాబుని మర్యాద పూర్వకంగా కలిసి, తిరుమల శ్రీవారి ప్రసాదం అందజేసినట్లు టీడీపీ యువగళం నాయకులు కాకర్ల సత్యేంద్ర తెలిపారు.
నాదెళ్ల శ్రీరాం, మద్దిపట్ల సురేష్, కూచిపూడి గణేష్, బొడ్డు కేశవ, ఉండవల్లి గోపాల్ స్వామివారి ప్రసాదం అందజేసిన వారిలో ఉన్నారు.

## సంక్షేమమంటే ఏంటో చూపించాం... అభివృద్ధి అంటే ఏంటో కూడా చేసి చూపిస్తాం.......

- ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ
- కిర్లంపూడి ఎంపీడీవో కార్యాలయంలో నెహ్రూ మీడియా సమావేశం....
- ఉచిత ఇసుక విధానంతో భవన నిర్మాణ రంగం మరింత వృద్ధి చెందుతుంది.....

వాలంటీర్లు లేకపోయినా సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయచ్చు......



**కిర్లంపూడి, పెన్ పవర్, జూలై 9 :** ఉచిత ఇసుక విధానంతో పేద ప్రజలకి ఎంతో మేలు చేకూరుతుందని ప్రభుత్వ ఖజానాకు రూపాయి తీసుకోకుండా ఉచితంగా ఇసుకను అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉచిత ఇసుక విధానాన్ని రాష్ట్రంలో ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మీడియా సమావేశంలో తెలిపారు. ఉచిత ఇసుక విధానాన్ని ఎన్డీఏ ప్రభుత్వం అమలులోకి తీసుకొచ్చిన సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కిర్లంపూడి ఎంపీడీవో కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఉచిత ఇసుక పాలసీని అధికారులు, ప్రజాప్రతినిధులు భాగస్వామ్యంతో గత ప్రభుత్వం కంటే మెరుగ్గా అమలు చేస్తామన్నారు. గత అయిదేళ్ల కాలంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఇసుకను అడ్డదారిలో అమ్ముకొని 50 వేల కోట్ల రూపాయలు దోచుకొందని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం దోపిడీ కారణంగా నిర్మాణ రంగం గత అయిదేళ్లలో కుదేలయ్యిందని , పేదలు ఇసుక కొరతతో పడిన ఇబ్బందులు చూసి ఉచితంగా ఇసుక ఇవ్వాలని చంద్రబాబు ఎన్నికల ముందు నిర్ణయం తీసుకుని ఎన్నికల్లో హామీ ఇచ్చి పారదర్శకంగా ఇప్పుడు అమలు చేస్తున్నారన్నారు. వాలంటీర్లు లేకపోతే పెన్షన్లు పంపిణీ చేయలేమని సంక్షేమ కార్యక్రమాలు ఆగిపోతాయంటూ గత ప్రభుత్వం చేసిన విమర్శలను ఆయన గుర్తు చేస్తూ ఆలోచన చేస్తే ఏదైనా సాధ్యమవుతుందని మా ముఖ్యమంత్రి ఒకటవ తేదీన సచివాలయ సిబ్బందితో పెన్షన్లు పంపిణీ చేసి నిరూపించారని అదే తేదీన రాష్ట్రంలోని ఉద్యోగులందరికీ జీతాలు చెల్లించి సంక్ష పరిపాలన అంటే ఏ విధంగా ఉంటుందో చేసి చూపించారని వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో బడ్జెట్ ద్వారా రాష్ట్రంలో అభివృద్ధి ఏ విధంగా ఉంటుందో చేసి చూపించేందుకు మా ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తెలిపారు. గతంలో కోర్టు తగాదాలలో ఉన్న ఇళ్ల స్థలాలను ఎంపిక చేసి గత పాలకులు ఇవ్వ లేకపోయారని, అంతే కాకుండా వాటిలో అవకతవకలకు పాల్పడ్డారని వాటిపై కూడా ఒక కమిటీని వేసి నిర్ధారణ చేసిన తర్వాత చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట రవి, జడ్పిటిసి తోట గాంధీ,మండల పార్టీ అధ్యక్షుడు చదరం చంటిబాబు,సర్పంచ్ గుడాల శ్రీలత రాంబాబు,టిడిపి నాయకులు ఎస్వీఎస్ అప్పలరాజు, బొదిరెడ్ల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి: సిఐటియు




- తమ న్యాయమైన కోర్కెలు తీర్చా లంటూ నిరసన
- సుప్రీంకోర్టు ఆదేశాలు, గత ప్రభుత్వం హామీలు అమలు చేయాలంటూ వినతి

**పోడూరు పెన్ పవర్ జూలై -0:** ఏళ్ల తరబడి అలుపెరగని సేవలందిస్తున్న అంగన్వాడి కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని పాలకొల్లు ప్రాజెక్టు అధ్యక్షురాలు పీతల రాజమణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జులై 10 అఖిల భారత కోర్కెల దినోత్సవం పురస్కరించుకుని అఖిలభారత సంఘం పిలుపు మేరకు సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం అంగన్వాడి కార్యకర్తలు , ఆశా కార్యకర్తలు సంయుక్తంగా పోడూరు తహసిల్దార్ కార్యాలయం ఎదుట తమ న్యాయమైన కోర్కెలు తీర్చాలంటూ నిరసన తెలిపి తాసిల్దార్ మురళీకృష్ణ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజమణి మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యూటీ అమలు చేయాలన్నారు. కనీస వేతనం రూ 26,000 పింఛన్, పిఎఫ్, ఈ ఎఫ్ లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. 42 రోజుల సమ్మె కాలంలో ప్రభుత్వం మినిట్స్ కాఫీలో అంగీకరించిన అంశాలను జీవోలుగా ఇవ్వాలన్నారు. అంగన్వాడి ప్రీ స్కూల్ బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. ఐదు సంవత్సరాల పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు వెళ్లకుండా సర్క్యులర్ ఇవ్వాలని కోరారు. నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఐసిడిఎస్ ప్రైవేటీకరణ, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్ చేశారు. ఎన్నికల తర్వాత జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో అంగన్వాడీ కార్యకర్తలను బలవంతంగా రాజీనామాలు, కేంద్రాలకు తాళాలు వేయడం, రాజకీయ వేధింపులను ఆపాలని డిమాండ్ చేశారు. ఐసిడిఎస్ ను బలోపేతం చేసి బడ్జెట్ ను పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు కేతా గోపాలం, సిపిఎం మండల పార్టీ కార్యదర్శి పిల్లి ప్రసాద్, అంగన్వాడి నాయకులు దొమ్మేటి నాగలక్ష్మి , ఎల్.జగదీశ్వరి, మండల నాయకులు, జిల్లా ఆశా నాయకులు జ్యోతి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు

## మెరుగైన వైద్య సేవలు అందించాలి: డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ

**పోడూరు, పెన్ పవర్, జూలై- 09:**


ప్రభుత్వ ఆసుపత్రికి వైద్య సేవ నిమిత్తం వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ ప్రసాద్ సూచించారు. పోడూరు పి హెచ్ సిలో ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభియాన్ (పీఎం ఎస్ఎంఎస్) కార్యక్రమంలో భాగంగా సోమవారం గర్భిణీ స్త్రీలను వైద్య పరీక్షలు అందించి మందులు అందజేశారు. గర్భిణీ స్త్రీలకు పరీక్షల నిమిత్తం అల్ట్రాసౌండ్ స్కానింగ్ యంత్రాన్ని అందించగా ఆయన పరిశీలించి పనితీరును తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెలలో మూడు, నాలుగు సార్లు గైనకాలజిస్ట్ ఆసుపత్రికి విచ్చేసి గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహిస్తారని ఆయన తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు సంఖ్యను పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆసుపత్రిలోనే సమగ్రంగా పరీక్షలు



నిర్వహించేందుకు ఈ యంత్రాన్ని అందించడం జరిగిందన్నారు. గర్భిణీ స్త్రీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైద్యులు శ్రీ వాసవి, సుప్రజ, సి హెచ్ ఓ సత్యనారాయణ, సూపర్వైజర్ నారాయణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను సత్కరించిన జగపతినగరం సర్పంచ్.....

జ్యోతుల నెహ్రూ ఘన స్వాగతం పలికిన టిడిపి శ్రేణులు...



**కిర్లంపూడి, పెన్ పవర్, జూలై 9 :** ఎమ్మెల్యేగా గెలిచిన జ్యోతుల నెహ్రూ మొదటిసారి ఎమ్మెల్యే హోదాలో నియోజకవర్గంలోని కిర్లంపూడి మండలంలోని మొదటిసారిగా జగపతినగరం గ్రామ పంచాయతీకి విచ్చేసారు. పంచాయతీకి విచ్చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కు సర్పంచ్ గుడాల శ్రీలత రాంబాబు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. మొదటిసారి పంచాయతీకి విచ్చేసిన ఎమ్మెల్యేకు పంచాయతీ సర్పంచ్ గుడాల శ్రీలత రాంబాబు పాలకవర్గ సభ్యులను మరియు పంచాయతీ, సచివాలయ అధికారులను పరిచయం చేశారు. అనంతరం ఎమ్మెల్యేకూ పుష్పగుచ్చాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గుడాల శ్రీలత రాంబాబు మాట్లాడుతూ మా ప్రియతమ నాయకులు భారీ విజయాన్ని అందుకొని మొదటిసారి పంచాయతీకి రావడం చాలా అందంగా ఉందని, గత వైసిపి ప్రభుత్వం నిర్వాహకం వల్ల పంచాయతీలు నిధుల కొరతతో చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నామని ప్రస్తుతం మా ఎమ్మెల్యే అండతో పంచాయతీని అభివృద్ధిలో పరుగులు పెట్టించేందుకు సిద్ధంగా ఉన్నామని ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు కూడా సరిగా అందేవి కావని అటువంటిది ఆర్థిక సంఘం నిధులను కూడా గత ప్రభుత్వం వెనక్కి లాక్కున్నప్పటికీ పారిశుద్ధ్యన్ని పంచాయతీలో పాటిస్తూ ప్రతినెల సమయానికి పారిశుధ్య కార్మికులకు జీతాన్ని అందిస్తున్న సర్పంచ్ గుడాల శ్రీలత రాంబాబును ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చదరం చంటిబాబు, టిడిపి నాయకులు తూము కుమార్, కుర్ల చిన్నబాబు, కాళ్ళ వెంకటేష్, ఆళ్ల శ్రీమన్నారాయణ పంచాయతీ కార్యదర్శి ఎన్టీఆర్ రమేష్ బాబు,ధనుంజయ్ రావు, ఉప సర్పంచ్ గౌతు జగన్నాథరావు,టిడిపి నాయకులు మాదిరెడ్డి విజయలక్ష్మి సూరిబాబు,ఆళ్ల శ్రీలక్ష్మి, మద్దాల మణికంఠ స్వామి, జనసేన నాయకుడు పాతిరెడ్డి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సంకల్పమే ఆయుధం




**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జులై 9:**సంకల్పమే ఆయుధంగా, విజయమే లక్ష్యంగా విద్యార్థులు ముందుకు సాగాలని ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి సూచించారు. ఏపీ నిట్, నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఇన్స్పైర్ మనాక్ మెంటర్ షిప్ అనే అంశంపై రెండు రోజులపాటు నిర్వహిం చనున్న వర్కుషాప్ ను ప్రారంభిం చారు. ముఖ్య అతిధి డాక్టర్ దినేష్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ వ్యక్తిగత, సామాజిక వికాసానికి విద్యే కీలకమని తెలిపారు. ప్రతి విద్యార్థి పరిశోధకుడిగా రాణించాలంటే పాఠశాల విద్య నుంచే బలమైన పునాది ఉండాలన్నారు. బట్టీ పట్టే చదువులు మార్కులు తెచ్చిపెడతా యే గాని విద్యార్థులను మేధావులుగా గుర్తించలేవన్నారు. సృజనాత్మక ఆలోచనలు, కొత్త కొత్త ఆవిష్కరణలు, ప్రాజెక్టులు, స్టార్టప్ లతో విద్యార్థులు మెరవాలని చెప్పారు. శాస్త్ర, సాంకేతిక పరిశోధనలకు గణితం, సైన్స్ ఎంతగానో దోహదపడుతున్నాయని, విద్యార్థులు ఆయా సబ్జెక్టులపై పట్టు సాధిం చాలన్నారు. విజేతుల వెనుక ఎటువంటి అదృష్టం, తారక మంత్రం ఉండవని, వారి వెనుక చక్కని ప్రణాళిక, అంకితభావం, కఠోర శ్రమ వంటి బ్రహ్మాస్త్రాలు ఉంటాయని వివరించారు. డీన్ రీసెర్చ్, కన్సల్టెన్సీ డాక్టర్ జి.ఆర్.కే శాస్త్రి, నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ ప్రాజెక్టు అసోసియేట్ డాక్టర్ సునీల్ భాస్కర్, ఎస్ సి ఈ ఆర్ టి స్టేట్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ భాగ్యశ్రీ మాట్లాడుతూ విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో రాణించాలంటే సబ్జెక్టులపై పట్టు సాధించడంతో పాటు బహుముఖ నైపుణ్యాలను బాల్యం నుంచే అలవర్చుకోవాలని సూచించారు. పరిశోధనల్లో కొత్త శిఖరాలను అధిరోహించాలంటే వినూత్న ఆలోచనలపై దృష్టి సారించాలని వివరించారు. నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ భారత ప్రభుత్వం ఈ ఇన్స్పైర్ అవార్డులకు సంబంధించి రాష్ట్రంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 6 నుంచి 10వ తరగతి చదువుతున్న 25 మంది విద్యార్థులను ఎంపిక చేసింది. తమ మార్గదర్శ లతో కార్యక్రమానికి హాజరైన విద్యార్థులందరికీ ఆచార్యులు బ్యాగ్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆచార్యులు డాక్టర్ వి.సందీప్, డాక్టర్ పి.శంకర్, డాక్టర్ సుదర్శన్ దీప, డాక్టర్ వినోత్ కుమార్ రాజా, డాక్టర్ భరణీ దరన్, డాక్టర్ జగన్ మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి సహకరించాలి




**కరప, పెన్ పవర్, జూలై 09:**రాజకీయ విబేధాలకు తావులేకుండా గ్రామాభివృద్ధికి నాయకులు, గ్రామస్తులు సహకరించాలని గ్రామసర్పంచ్ రెడ్డిపల్లి వెంకటమాధవి కోరారు. మండలం పెనుగుదురులో మంగళవారం జరిగిన గ్రామసభలో ఆమె మాట్లాడారు. గ్రామకార్యదర్శి బి.చంద్రకళ మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తిచెందకుండా అన్నిచర్యలు తీసుకుంటున్నామన్నారు. ఉన్నతాధికారుల సూచనలమేరకు మంచినీటి ట్యాంక్ ను వారానికొకసారి శుభ్రంచేయించి, క్లోరినేషన్ తర్వాతనే తాగునీరు సరఫరా చేయడం జరుగుతుందన్నారు. వీధులను పరిశుభ్రంగా ఉంచేందుకు పారిశుధ్యం పనులు చేయించడం జరుగుతోందన్నారు. జనన, మరణాల నమోదుగురించి, పంచాయతీ నిర్వహిస్తున్న విధులను కార్యదర్శి వివరించి, ప్రజలకు అవగాహన కల్పించారు. దేవస్థానం భూములకు సంబంధించి సమస్యను కొంతమంది లేవనెత్తగా దానికి గ్రామస్తులందరూ సమావేశమై ఏమిచేయాలో సమిష్టిగా నిర్ణయం తీసుకుందామని వివిధ పార్టీల నాయకులు చెప్పడంతో దానికి అందరూ అంగీకరించారు. గ్రామసభ గురించి జనసేనపార్టీ నాయకులుకానీ, పంచాయతీవారు కానీ చెప్పలేదని, కూటమి ప్రభుత్వం వచ్చినా గ్రామంలో టీడీపీ నాయకులను పట్టించుకోక దారుణమని టీడీపీ మండల ఎస్సీనాయకుడు పులపకూర మహేష్ ఆరోపించారు. మండల జనసేన అధ్యక్షుడు బండారు మురళి, బండారు వెంకటేశ్వరరావు , పంచాయితీ వైస్ ప్రెసిడెంట్ తుమ్మలపల్లి విష్ణు తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉచిత ఇసుక పాలసీ విధానాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, సబ్ కలెక్టర్ శ్రీవాత్సవ్





**కొవ్వూరు, పెన్ పవర్, జులై 9:** సామాన్యులకు ఇసుక అందుబాటులో తీసుకుని రావడంలో లాంఛనంగా ప్రారంభించడం జరిగిందని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం కుమారదేవం గ్రామంలో ఇసుక స్టాక్ పాయింట్ వద్ద ఉచిత ఇసుక పంపిణీ కార్యక్రమాన్ని సబ్ కలెక్టర్ అశు తోష్ శ్రీవాత్సవ్, కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కొవ్వూరు నియోజకవర్గ పరిధిలో ఇళ్లను నిర్మించుకునే వినియోగదారులకి ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉచితంగా ఇసుక పంపిణీ అందుబాటులోకి తీసుకొని రావడం జరుగుతుందన్నారు. గత ఐదు సంవత్సరాలుగా పేద నిరుపేద కుటుంబాలు ఇళ్ల నిర్మాణం కోసం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనడం జరిగిందన్నారు. నేడు ప్రధానమంత్రి మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ లకి పేద ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. వాస్తవ లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దళారుల ప్రమేయం లేకుండా పారదర్శకంగా ఇసుక పాలసీ విధానాన్ని అమలు చేయడానికి మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. రాష్ట్ర విభజన సమయంలో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న, ఆనాడు ఉచిత ఇసుక పాలసీ అమలు చేసిన సందర్భాన్ని ఎమ్మెల్యే గుర్తు చేశారు. గత ఐదు సంవత్సరాల కాలంలో గత ప్రభుత్వం రాష్ట్రాన్ని 13 లక్షల కోట్ల మేర అప్పులు పాలుచేయడం చూసారని పేర్కొన్నారు. అయితే ఎన్నికల హామీలో భాగంగా ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పెన్షన్ మూడు నెలల హామీ 3 వేలు, జూలై నెల పెన్షన్ 4 వేలు వెరసి రూ.7 వేలు ఇచ్చి హామీ అమలు చేశామన్నారు. అదే విధంగా ఉచిత ఇసుక హామీ నేటి నుంచి అమలు చేసినట్లు పేర్కొన్నారు. టన్ను ఇసుక ధర రూ.275 నిర్ణయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టరు అశుతోష్ శ్రీవాత్సవ్ మాట్లాడుతూ ఒక వ్యక్తికి 20 మెట్రిక్ టన్నుల ఇసుకను ఉచిత ఇసుక పాలసీ విధానంలో ప్రజలకి అందుబాటులోకి తీసుకొని రావడం జరిగిందన్నారు. ప్రజలు మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించి ప్రభుత్వం నిర్దేశించిన సూచనలు పాటించి, అధికారులకి సహకరించాలని కోరారు. తగిన ఆధారాలు అందచేసి ఈ పథకం యొక్క ప్రయోజనాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టుమెన్ కమిటీ సభ్యులు, జొన్నలగడ్డ చౌదరి, కంఠమణి రామకృష్ణ, స్థానిక కూటమి నాయకులు సూరపనేని చిన్ని, వట్టికూటి వెంకటేశ్వరరావు, నామన పరమేశ్వరరావు, దాయిన రామకృష్ణ, కాకర్ల నారాయుడు, టీ.వీ.రామారావు, బోడపాటి ముత్యాలరావు, గురజాల సురేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు,

## అధికారులు బాధ్యతతో, సమన్వయంతో పని చేయాలి.....

- ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ
- కిర్లంపూడిలో మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే....
- సమావేశానికి అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరవ్వాలి....
- సమగ్ర సమాచారంతోనే అధికారులు సర్వసభ్య సమావేశానికి హాజరవ్వాలి.....
- డయేరియా పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి......



**కిర్లంపూడి, పెన్ పవర్, జులై 9 :** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం కిర్లంపూడి మండలం సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ తోట రవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత మొదటిసారిగా మండల సమావేశానికి విచ్చేసిన జ్యోతుల నెహ్రూ కు మండల పాలకవర్గ సభ్యులు మరియు టిడిపి నాయకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం మండలంలో వివిధ శాఖల అధికారులను ప్రస్తుతం ఉన్న శాఖ పరమైన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ మండలంలోని ప్రతి శాఖకు చెందిన అధికారి తప్పనిసరిగా సర్వసభ్య సమావేశానికి హాజరయ్యేలా చూడాలని ఎంపీడీవో రాజేశ్వరరావును ఆదేశించారు. సమావేశానికి హాజరయ్యే ప్రతి అధికారి కూడా రెండు రోజుల ముందు సమగ్రమైన సమాచారాన్ని ప్రతుల రూపంలో ప్రతి ఒక్క సభ్యునికి అందజేసి దానిపై సమగ్రంగా చర్చించేందుకు మండలాన్ని మరింత అభివృద్ధి పరిచేందుకు అణువుగా ఉండేలా మండల సర్వసభ్య సమావేశం సాగేందుకు కృషి చేయాలన్నారు. మండలంలో ప్రస్తుతం ఉన్న రహదారుల పరిస్థితి మరియు వాటిని పరిష్కరించేందుకు ఉన్న మార్గాలను సమగ్ర నివేదికతో అందజేయాలని నెహ్రూ రహదారుల శాఖ అధికారులను కోరారు. ప్రస్తుతం డయేరియా వ్యాపిస్తున్న తరుణంలో రూరల్ వాటర్ సప్లై మరియు పంచాయతీ మరియు వైద్య ఆరోగ్యశాఖ సమన్వయంతో ప్రతి వారం రోజులకు ఒకసారి వాటర్ ట్యాంకులను పరిశీలించి 15 రోజులకు ఒకసారి వాటిని శుభ్రపరచాలని ఆదేశించారు. అనంతరం పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజల యొక్క వినతులను స్వీకరించి వాటిని పరిష్కరించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి తోట గాంధీ, వైస్ ఎంపీపీలు, ఎంపీడీవో రాజేశ్వరరావు, పలు శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

## ఎంపీడీవోను కలిసిన గ్రేడ్ -5 కార్యదర్శులు



**కాజులూరు,పెన్‌పవర్‌జూలై9:** ఇటీవల ఇన్‌చార్జి ఎంపీడీవోగా భాధ్యతలు స్వీకరించిన పి.నాగేశ్వర శర్మను మండల పరిధిలోని గ్రేడ్-5 పంచాయతీ కార్యదర్శులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు.పుష్పగుచ్ఛాలు,స్వీట్ ప్యాకెట్లు అందజేసి కార్యదర్శుల ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రస్తుతం పరిపాలనాధికారిగా కొనసాగుతూ,ఇన్ ఛార్జ్ బాధ్యతలు స్వీకరించడం మాకు ఎంతో సంతోషంగా ఉందని గొల్లపాలెం సచివాలయం-2 కార్యదర్శి జహంగీర్ అన్నారు.

## మనస్థాపం చెంది చెద మందు త్రాగిన మహిళ

**ఆత్రేయపురం పెన్ పవర్ జూలై 9:** మహిళ మనస్థాపం చెంది చెద మందు త్రాగిన ఘటన ర్యాలీ గ్రామంలో చోటుచేసుకుంది.ర్యాలి గ్రామానికి చెందిన బండారు నిర్మల, భర్త నాగేంద్ర, 20 సం, వివాహమై ఇద్దరు పిల్లలు సోమవారం తెల్లవారుజామున ఇంటి ప్రక్కన ఉన్నటువంటి శివ అనే యువకుడు తన మీద బలాత్కారం చేయడానికి ప్రయత్నించడంతో ఆమె భయంతో కేకలు వేయగా తన భర్త రావడం తో ఆ యువకుడు పారిపోయాడు.ఆమె మనస్థాపం చెంది చెద మందు సేవించడంతో. కుటుంబ సభ్యులు చికిత్స కోసం ఆమెను హాస్పిటల్ తరలించారు. చికిత్స పొందుతూ ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఆత్రేయపురం ఎస్ఐ ఎస్. శ్రీనివాస్ తెలిపారు

## కార్పొరేషన్ భవనాన్ని వేగంగా పూర్తి చేయండి

- సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు
- అధికారులతో కలిసి నిర్మాణ పనులు పరిశీలన



**కాకినాడ.పెన్ పవర్ జులై 9 :** విశాల ప్రాంగణంలో నిర్మిస్తున్న కాకినాడ నగరపాలక సంస్థ నూతన భవనాన్ని వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) కోరారు. మంగళవారం అయిన నగరపాలక సంస్థ కమిషనర్ జే. వెంకటరావు, ఇతర అధికారులతో కలిసి సినిమా రోడ్ లో నిర్మిస్తున్న నూతన భవన ప్రాంగణాన్ని పరిశీలించారు. పనుల ప్రగతిని కమిషనర్ వెంకటరావు ఎమ్మెల్యే వనమాడికి వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రూ.38 కోట్ల స్మార్ట్ సిటీ నిధులు, రూ.20 కోట్ల నగరపాలక సంస్థ నిధులతో ప్రతిపాదించిన కార్పొరేషన్ భవనం నాలుగేళ్లు గడిచినా పూర్తి కాకపోవడం విచారకరమన్నారు. పన్నుల రూపంలో ఏటా రూ 77 కోట్లు వసూలవు తున్నప్పటికీ కార్పొరేషన్ కు సొంత భవనాన్ని రూపొందించుకోలేకపోయామన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన నిర్లక్ష్యం వల్లే పనులు కుంటుపడ్డాయని వనమాడి విమర్శించారు. అవసరమైతే నగరపాలక సంస్థ నిధులు ద్వారా పనులు వేగంగా పూర్తి చేయాలని సూచించారు.కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ జే.వెంకటరావు మాట్లాడుతూ స్మార్ట్ సిటీ ప్రాజెక్టును మార్చి 2025 వరకు పొడిగించారని,ఆ సమయంలోపు చాలావరకు పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎమ్మెల్యే వనమడి సూచనలను కార్పొరేషన్ ప్రత్యేక అధికారి,కలెక్టర్ షాన్ మోహన్ సగిలి దృష్టికి తీసుకువెళ్లి పనులు వేగవంతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ సూపరింటెండెంట్ ఇంజనీర్ పి.సత్యకుమారి, కార్యదర్శి ఎం.ఏసుబాబు, స్మార్ట్ సిటీ ఎస్ఈ వెంకటరావు, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీ చరణ్, టిడిపి నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరు, పాల్గొన్నారు.

## గత ప్రభుత్వం పురుషోత్తపట్నం నీటిని విడుదల చేయలేకపోయింది



- జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట, పెన్ పవర్, జూలై9:** జగ్గంపేట మండలం రామవరం గ్రామంలో పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం ఫేజ్-2 పంపును మంగళవారం జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, పిఠాపురం జనసేన ఇన్చార్జి శ్రీనివాస్ స్విచ్ ఆన్ చేసి ప్రారంభించి నీటిని విడుదల చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేలు నెహ్రూ, సత్యప్రభ గోదారమ్మకు హారతులు ఇచ్చి పూజలు చేసి పసుపు, కుం కుమ సమర్పించారు. అనంతరం ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ ఈ పథకం ద్వారా నీటిని ఎవరు ఎమ్మెల్యేగా అధికారంలో ఉంటే వారు ప్రారంభించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. అయితే దురదృష్టవ శాత్తు గత ఐదు సంవత్సరాల్లో ఈ అవకాశం వైసీపీకి దక్కలేదన్నారు. మళ్లీ తిరిగి తమకే ఈఅవకాశం వచ్చిందన్నారు. గతంలో సీఎం చంద్రబాబుతో ఈపథకం ప్రారంభించడం జరిగిందని మళ్లీ ఇప్పుడు తిరిగి పునః ప్రారంభించామన్నారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ మొదలై రుతపవనాలు బాగున్నా పై ప్రాంతాల్లో వర్షాలు పడక ఏలేరు నీరు లేకుండాపోయిందన్నారు. ఏలేరులో మొన్నటి వరకు కేవలం 3.36టీఎంసీల నీరు ఉంటే గత రెండు రోజుల నుంచి వర్షాలు కురవడంతో 5టీఎంసీల వరకు నీరు చేరిందన్నారు. దానికి తోడు పురుషోత్తపట్నం నీరు తోడవడంతో ఈసీజన్లో సాగునీటి ఇబ్బంది ఉండదని అలాగే విశాఖ స్టీల్ ప్లాంట్ కు సరఫరా అవుతుందన్నారు. గత ప్రభుత్వంలో గట్టిగా గొడవ చేయడంతో రెండు పంపులతో పురు షోత్తపట్నం ఫేజ్2 నుంచి విశాఖపట్నంకు తాగునీటి కోసం ఎంతో ఒత్తిడితో నీరు విడుదల చేశారే తప్ప పూర్తిస్థాయిలో నీటిని విడుదల చేయలేకపోయారని విమర్శించారు. కానీ తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎటువంటి ఒత్తిడి లేకుండా పంపులను సిద్ధం చేసి నీటిని విడుదల చేశామన్నారు. గతంలో అన్ని ప్రాజెక్టులను మూలన పెట్టేశారని తమ అధికారంలో అన్ని ప్రాజెక్టులు తిరిగి పునఃప్రారంభిస్తామని నెహ్రూ పేర్కొన్నారు. రామవరం పురుషోత్తపట్నం ఫేజ్-2 నుంచి నీరు ఏలేరుకు చేరుకుని అక్కడి నుంచి కిర్లంపూడి, పిఠాపురం, ప్రత్తిపాడు పరిధిలోని ఏలేరు ఆయకట్టు భూములకు సాగునీరు, విశాఖ స్టీల్ ప్లాంట్ కు తాగునీరు సరఫరా అవుతుంది. పురుషోత్తపట్నం నీరు విడుదల చేయడంతో ఏలేరు ఆయకట్టు రైతాంగం ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, జగ్గంపేట మండల టీడీపీ అధ్యక్షుడు మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షుడు అడబాల వెంకటేశ్వరరావు, జంపన సీతారామచంద్ర వర్మ, గొల్లపల్లి బుజ్జి, మండపాక చిన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రోటోకాల్ తప్పనిసరి - ఎమ్మెల్యే






- రాష్ట్రం అభివృద్ధివైపు అడుగులు

**రంగంపేట,పెన్ పవర్, జులై 09:** పార్టీ ఏదైనా నాయకులకు అధికారులందరూ ప్రోటోకాల్ తప్పనిసరిగా పాటించాలని అనపర్తి నియోజవర్గం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సూచించారు.మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు నివేదికలు చదివి వినిపించగా ఎమ్మెల్యే సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా గ్రామాలలో ఏ సమస్య అయినా తను దృష్టికి తీసుకువస్తే సమస్యను పరిష్కరిస్తామని అన్నారు.ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో ప్రజలకు అభివృద్ధి ఫలాలను,సంక్షేమ ఫలాలను అందించడంలో అధికారులు సమన్వయంగా పనిచేయాలని సూచించారు.గత ఐదేళ్లుగా వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ ఏనాడు అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు.కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీల ప్రకారం అభివృద్ధి,సంక్షేమాలతో రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వంలో పెన్షన్ 2000 నుంచి 3000 చేస్తారని ఐదు సంవత్సరాలకి పెంచారని, చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం నాలుగు వేల రూపాయలు పెంచి ఏప్రిల్ నుండి జులై వరకు వృద్ధులకు, వితంతువులకు 7000 రూపాయలు, వికలాంగులకు 6000 రూపాయలు అందించే మన్నారు.పెన్షన్ ఒక్కరోజులో 96 శాతం పూర్తి చేసామని,ఇందుకు కృషి చేసిన అధికారులకు అభినందనలు తెలిపారు.చాగల్నాడు ఎత్తిపోతల పథకం కాలవ ద్వారా సుమారు 23000 ఎకరాలకు అందించవలసిన నీరు గత ప్రభుత్వంలో కనీసం 3000 ఎకరాలకు కూడా అందించలేదన్నారు. ఇరిగేషన్ శాఖ అధికారులతో చర్చించే సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకునే వెళ్లి మరమ్మతులు చేయిస్తున్నట్టు తెలిపారు. త్వరలోనే రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సాగునీరు మండలానికి అందిస్తామని అన్నారు.ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధికి అడుగులు వేస్తుందన్నారు. అమరావతి,పోలవరం ప్రాజెక్ట్ రాష్ట్రానికి ఎంతో అవసరమని అన్నారు. ఐదు సంవత్సరాలుగా రాజధాని లేని పరిపాలన చేశారని రాష్ట్రానికి రాజధాని ఎంతో అవసరం అన్నారు. పోలవరం పూర్తయితే తూర్పు,పశ్చిమ జిల్లాలలో ప్రతి ఒక్క ఎకరానికి సాగునీరు అందుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఐసిడిఎస్ అధికారి ప్రోటోకాల్ పాటించకపోవడంపై స్థానిక జడ్పిటిసి సభ్యుడు పేపకాయల రాంబాబు సభలో ప్రశ్నించారు. కొన్నాళ్లగా మర్చిపోయిన సభ నియమాలను మంగళవారం నాయకులు,అధికారులు పాటించడం విశేషం. సర్వసభ సమావేశానికి గెలిచిన నాయకురాల కుర్చీలలో వాళ్ళ భర్తలు కూర్చునేవారు.సుమారు 23 శాఖల అధికారులకు నామమాత్రానికి ఒక ఐదు ఆరుగురు అధికారులు మాత్రమే హాజరయ్యేవారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎండిఓ పి. వెంకటరత్నం,ఉపాధి హామీ పీడీ, తాసిల్దార్ లతీఫ్ షాషా,జడ్పిటిసి సభ్యుడు వేపకాయల రాంబాబు, ఇంచార్జ్ ఎంపీపీ రాంబాబు, వైసిపి కోఆర్డినేటర్ లంక చంద్రన్న, రంగంపేట పి ఎస్ సి వైద్య అధికారి వేణు లక్ష్మి, ఏపీవో జి. వెంకటేశ్వర్లు వివిధ శాఖ అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా డాక్టర్ నాగేశ్వరరావు ప్రమాణ స్వీకారం.






**ఏలేశ్వరం, పెన్ పవర్, జూలై 9:** లయన్స్ క్లబ్ ఆఫ్ బనానా ల్యాండ్ ఏలేశ్వరం అధ్యక్షునిగా ప్రముఖ నేత్ర వైద్యులు డాక్టర్ అనుసూరి నాగేశ్వరరావు మంగళవారం ప్రమాణ స్వీకారం చేశారు. స్థానిక ఫంక్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ తాను పేద ప్రజలకు వైద్య సేవలు అందించడం ద్వారా లైన్స్ క్లబ్ గుర్తించి తనను అధ్యక్ష పదవికి ఎంపిక చేశారు అన్నారు. ఏలేశ్వరం పరిసర ప్రాంతాల్లో ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో తన వైద్య సేవలను లయన్స్ క్లబ్ ద్వారా ప్రజాసేవలను మరింత విస్తృత పరిచేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం పేద విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు.వృద్ధులకు 10 కేజీలు రైస్ బ్యాగులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ గవర్నర్ కెవి సుబ్బరాజు, డివిఎస్ రాజు, రీజన్ చైర్మన్ డాక్టర్ వై రామకృష్ణ, జోన్ చైర్మన్ పిఇ భరతవాజ్, క్లబ్ కార్యదర్శి వూర రాజబాబు, కోశాధికారి కప్పల భూషణం, సభ్యులు జ్యోతుల నాగ సత్య శ్రీనివాస్, అలమండ వెంకట దుర్గాప్రసాద్, ఏ గోపాలకృష్ణ, నడిమింటి ప్రసాద్, తాళ్లూరు గొల్లాజి, ఆది మూలం కనక విజయ్, కోట శ్రీనివాస చక్రవర్తి, చదువోలు రాజా, వీరితో పాటు డాక్టర్ సజ్జ సునీల్, డాక్టర్ అఫ్జల్ ఖాన్, గొల్లపూడి గణేష్, అమృత లాబరేటరీ అధినేత తుండూరి రాము క్లబ్ మెంబర్ షిప్ తీసుకున్న వారిలో ఉన్నారు. సభ్యులందరూ నాగేశ్వరరావు ను పూలమాలతో సత్కరించి అభినందించారు.

## తాళ్ళపూడి పి.హెచ్.సీ ని ఆకస్మిక తనిఖీ చేసిన డిఎం అండ్ హెచ్ఓ వెంకటేశ్వరరావు



**తాళ్ళపూడి, పెన్ పవర్, జులై 9:** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె.వెంకటేశ్వరరావు తాళ్లపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ నేపథ్యంలో పి.హెచ్.సి సిబ్బందికి పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. పి.హెచ్.సీలో డెలివరీలు చెయ్యాలి అని, రాబోయే కాలంలో సిబ్బంది అందరు అప్రమత్తంగా ఉండి వ్యాధులు ప్రభలకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డిఎం అండ్ హెచ్ఓ వెంట పి.హెచ్.సి వైద్యాధికారిణి డాక్టర్ హారిక గుప్త, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎం.వెంకటేశ్వరావు, హెల్త్ సూపర్వైజర్లు, సిబ్బంది ఉన్నారు.

# పార్కు' నిర్వహణ పై కమిషనర్ అసంతృప్తి

● వాచ్ మెన్ తొలగింపు

**కాకినాడ. పెన్ పవర్ జులై 9 :**కాకినాడ 43వ డివిజన్లోని తోట నరసింహం పార్కు నిర్వహణా లోపాలపై నగరపాలక సంస్థ కమిషనర్ జే.వెంకటరావు అసంతృప్తి వ్యక్తం చేశారు. పార్కు ప్రాంగణాన్ని కమర్షియల్ గా మార్చేసారంటూ మండిపడ్డారు. అక్కడ ఉన్న అనధికార వ్యాపారాలను సీజ్ చేసి, వాచ్ మెన్ ను విధుల నుంచి తొలగించారు. పార్కులో అనేక అవకతవకులు జరిగాయంటూ స్థానిక జనసేన, టిడిపి నాయకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఈ పి. సత్యకుమారి,ఇతర అధికారులతో కలిసి కమిషనర్ మంగళవారం అక్కడకు విచారణకు వెళ్లారు. ఓ కార్పొరేట్ సంస్థ నిధులతో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ ను వాణిజ్యపరంగా నిర్వహించడం, పార్కు ప్రాంగణంలో అనుమతి లేకుండా అనధికారికంగా టైలరింగ్ నిర్వహించడం, ట్రావెలింగ్ ఏజెన్సీ నడపడం, ఓ ఐస్ క్రీమ్ వ్యాపారం కొనసాగించడం వంటి లోపాలను గుర్తించారు. ఒకరికి వేతనం ఇస్తుంటే మరొకరితో పనులు చేయించడం వంటి అవకతవకలు బయటపడ్డాయి. దీనిపై మండిపడ్డ కమిషనర్ ఆయా కార్యకలాపాలను సీజ్ చేయాలని ఆదేశించారు. ప్రస్తుత వాచ్ మెన్ ను తొలగించి మరొకరిని నియమించాలని అధికారులకు సూచించారు. అక్కడ వ్యాపారాల నిర్వహణలో భాగంగా విద్యుత్ బిల్లుల రూపంలో నగరపాలక సంస్థకు కలిగిన నష్టాన్ని సంబంధిత వ్యక్తుల నుంచి వసూలు చేయాలని కమిషనర్ స్పష్టం చేశారు.



రికార్డులను పూర్తిస్థాయిలో తనిఖీ చేసిన అనంతరం బాధ్యులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలకు ఆహ్లాదాన్ని కలిగించేందుకు, సేద తీరేందుకు ఏర్పాటుచేసే పార్కుల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా పార్కులను అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఈఈ మాధవి, ఉద్యాన సహాయ సంచాలకులు టీవీ శిరిల్, అసిస్టెంట్ ఇంజనీర్ వై. నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## ఎండిఓకు పదవి విరమణ సత్కారం



**రంగంపేట, పెన్ పవర్, జులై 09:** మండలంలోని ఎండిఓగా పనిచేసి పదవీ విరమణ తీసుకున్న బి. శ్రీరామరాజుకు ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సాలువ కప్పి, ఫ్లవర్ బుకే ఇచ్చి సత్కరించారు. శ్రీరామరాజు విలేజ్ డెవలప్మెంట్ ఆఫీసర్గా విధుల్లోకి చేరి ఎండిఓగా పదవి విరమణ చేశారు. ఆయన 31 సంవత్సరం ప్రభుత్వ విధులు నిర్వహించి జూన్ 30న పదవి విరమణ తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ లతీఫ్ షాషా, ఇంచార్జ్ ఎండిఓ పి. వెంకటరత్నం, జడ్పిటిసి సభ్యుడు వేపకాయల రాంబాబు, వైసిపి కోఆర్డినేటర్ లంక చంద్రన్న, జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి ఆళ్ళ గోవిందు, మండల టిడిపి అధ్యక్షుడు ఎలుగుబంటి సత్తిబాబు, మండల బిజెపి అధ్యక్షుడు సాయిరాం, మండలంలో వివిధ శాఖ అధికారులు,కార్యదర్శులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మూడు క్రిమినల్ చట్టాల అమలుకు వ్యతిరేకంగా పోరాడుదాం

ఐ.ఎఫ్.టి.యు రాష్ట్ర అధ్యక్షుడు మరుకుర్తి యేసు



**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 9 :** కేంద్ర ప్రభుత్వం జూలై 1 నుంచి అమలు చేస్తున్న మూడు క్రిమినల్ చట్టాలకు వ్యతిరేకంగా పోరాడుదామని ఐ.ఎఫ్.టి.యు రాష్ట్ర అధ్యక్షుడు కామ్రేడ్ మరుకుర్తి యేసు, కార్యదర్శి కామ్రేడ్ ఆర్.మోహన్ అన్నారు. మంగళవారం జగ్గంపేట షాదీఖానాలో భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ.ఎఫ్.టి.యు) రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మరుకుర్తి యేసు, మోహన్ మాట్లాడుతూ బ్రిటిష్ పాలకులు తెచ్చిన వలస చట్టాలను భారతీకరిస్తున్నామని పేరుతో ఫాసిస్ట్ మోడీ ప్రభుత్వం ఇండియన్ పీనల్ కోడ్ 1860, ఇండియన్ క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ 1872, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ 1892లను సవరించిందన్నారు. ఈ సవరణలలోని ఇండియన్ పీనల్ కోడ్ 1860 స్థానంలో తీసుకు వచ్చిన భారతీయ న్యాయ సంహిత(బియన్ యస్ )లో సెక్షన్ 102/1,2లో ఆటో,లారీ డ్రైవర్లకు ఉరితాళ్లు బిగించే విధంగా సవరణ చేయబడిందని ఈ సవరణలో భాగంగా తీసుకొచ్చిన హిట్ అండ్ రన్ యాక్ట్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే సీఎం చంద్రబాబు నాయుడు ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలన్నారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రభుత్వ రంగంలో కొనసాగించేలా అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. తెలంగాణ ఐ.ఎఫ్.టి.యు రాష్ట్ర అధ్యక్షురాలు కామ్రేడ్ జి.అనురాధ మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్ లు అమలు చేయకుండా, మూడు క్రిమినల్ చట్టాలు నిలుపుదల చేయాలన్నారు. రాష్ట్ర జనరల్ కౌన్సిల్ కు ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇటీవల ఎన్నికలు జరిగి కేంద్రంలో, రాష్ట్రంలో కొత్త ప్రభుత్వాలు కొలుతీరాయని కొత్తగా కొలువుతీరిన పాలకులు అభివృద్ధి జపం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. పెట్టుబడుదారులు, కార్పొరేట్ శక్తులను అభివృద్ధిపరిచేలా కేంద్ర ప్రభుత్వం విధానాలను అవలంబిస్తుందన్నారు. అందుకే కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలపై దాడి చేస్తున్నారని కార్మిక చట్టాలను కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా సవరణ చేస్తున్నారని, ప్రజల ప్రాథమిక హక్కులను కాలరస్తూ మూడు క్రిమినల్ చట్టాలను అమలులోకి తీసుకొచ్చారని కార్మిక వర్గం సంఘటితంగా పోరాడి కార్మిక వ్యతిరేక చట్టాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.
అనంతరం నూతన కార్యవర్గాన్ని మహాసభలో ఎన్నుకున్నారు.

## వేగంగా 'కోనోకార్పస్' చెట్ల తొలగింపు

పర్యవేక్షించిన కమిషనర్, డీఎఫ్ఓ



**కాకినాడ. పెన్ పవర్ జులై 9 :**పర్యావరణానికి, ప్రజారోగ్యానికి హాని కలిగించే కోనోకార్పస్ చెట్ల తొలగింపు ప్రక్రియ వేగవంతం చేసినట్లు కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ జే. వెంకటరావు, జిల్లా అటవీ శాఖాధికారి ఎస్.భరణి చెప్పారు. మంగళవారం కమిషనర్,డిఎఫ్ఓ లు జన్మభూమిపార్క్, బోట్ క్లబ్ పార్కులను సందర్శించారు. ఇటీవల జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి ఇచ్చిన ఆదేశాల మేరకు కొనో కార్పస్ చెట్ల తొలగింపు ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు, ప్రత్యామ్నాయ చర్యలను ఇద్దరు అధికారులు పర్యవేక్షించారు. తొలుత జన్మభూమి పార్క్ ను, ఆ తర్వాత బోట్ క్లబ్ పార్క్ ను అధికారులు సందర్శించారు. కాకినాడలోని వివిధ పార్కుల్లో సుమారు 500 కోనో కార్పస్ చెట్లు ఉండగా ఒక్క బోట్ క్లబ్ పార్క్ లోనే 100 చెట్లు ఉన్నాయి. వీటిని తొలగిస్తున్న విధానాన్ని పర్యవేక్షించి ఉద్యాన సహాయ సంచాలకులు టీవీ శిరిల్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వీటి స్థానంలో ప్రత్యామ్నాయంగా పార్కుల్లో టబూబియా బాటిల్ ఫ్రెష్, వెదురు వంటి మొక్కలను నాటే అంశంపై చర్చించారు. కోనో కార్పస్ వల్ల కలిగే నష్టాలను దృష్టిలో ఉంచుకొని నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి,కలెక్టర్ షాన్ మోహన్ సగిలి ఆదేశాల మేరకు ఈ ప్రక్రియను వేగవంతం చేశామని కమిషనర్ వెంకటరావు తెలిపారు. కళాశాలలు, పాఠశాలల్లో కూడా వీటిని దశలవారీగా తొలగిస్తామన్నారు.

## బైక్ పై ప్రయాణిస్తే హెల్మెట్ తప్పనిసరి



**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 9 :** బైక్ పై ప్రయాణించే సమయంలో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ పెట్టుకోవాలని జగ్గంపేట ఇన్చార్జి ఎస్ ఐ కే.బలరాం అన్నారు. మంగళవారం జగ్గంపేట అక్షర డిగ్రీ కాలేజీలో విద్యార్థినీ విద్యార్థులకు హెల్మెట్ల వాడకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై బలరాం మాట్లాడుతూ విద్యార్థులు కాలేజీలకు వెళ్లే సమయాల్లో ఇతర ప్రయాణాల్లో హెల్మెట్ వాడకం అలవాటు చేసుకోవాలన్నారు. హెల్మెట్ల వాడకం ఎంతో సురక్షితమని రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు హెల్మెట్ ప్రాణాలను కాపాడుతుందన్నారు. హెల్మెట్ల వాడకం దాని ఉపయోగాన్ని, భద్రత గురించి విద్యార్థులకు వివరించారు.

## త్రుటిలో తప్పిన ప్రమాదం




**పోడూరు, పెన్ పవర్, జులై -09:** నరసాపురం, నిడదవోలు ప్రధాన రహదారిపై సర్వే కర్రలను తీసుకెళ్తున్న వ్యాన్ వెనుక చక్రం విరిగిపోవడంతో పెనుప్రమాదం తప్పిన ఘటన మంగళవారం కవిటం వద్ద చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం.. కోనసీమ జిల్లా అంతర్వేది నుంచి తాడేపల్లిగూడెం వెళ్తున్న వ్యాన్ సర్వే కర్రలను తరలిస్తోంది. ఈ క్రమంలో కవిటం వంతెన వద్దకు వచ్చేసరికి వాహనం వెనుక చక్రం విరిగిపోయింది. వంతెన దిగువ భాగం కావడంతో ఒకవైపు కాలువ, మరొకవైపు గృహాలు ఉండడం, అదే సమయంలో వెనుక, ముందు నుంచి వాహనాలు రాకపోవడంతో చోధకుడు చాకచక్యంగా వాహనాన్ని అదుపు చేశాడు. దీంతో ప్రమాదం త్రుటిలోతప్పిందని స్థానికులు తెలిపారు.

## శెట్టిబలిజ సంఘం అధ్యక్షులుగా శ్రీధర్ ఎన్నిక




**కాజులూరు, పెన్‌పవర్, జూలై9ః**రామచంద్రపురం నియోజకవర్గం తాలూకా శెట్టిబలిజ సంఘ కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఈనేపథ్యంలో మంగళవారం రామచంద్రపురం పట్టణంలోని శెట్టిబలిజ సంఘ భవనంలో ఏర్పాటుచేసిన సర్వ సభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని
సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా దొగల శ్రీధర్, ఉపాధ్యక్షు లుగా పంపన శ్రీనివాసు,కార్యదర్శిగా పెంకే విశ్వేశ్వరరావు,కోట శ్రీనివాసరావు, కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగిందని శ్రీధర్ తెలిపారు. రామచంద్రపురం నియోజకవర్గంలోని కె.గంగవరం, కాజులూరు, రామచంద్రపురం మండలాలకు సంబంధించి శెట్టిబలిజ సభ్యులు హాజరై కొన్ని సమస్యలపై ముందుగా చర్చించిన అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందన్నారు. కొత్తగా శెట్టిబలి సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన దొంగల శ్రీధర్ శెట్టిబలిజ సంఘాల అభివృద్ధికి తనవంతు కృషిచేయడం జరుగుతుందని సభ్యులకు హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గం స్థాయిలో బీసీ నేతలు, మేధావులు,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇచ్చిన జేఎల్ఎంఎల్



**రంగంపేట,పెన్ పవర్,జులై 09:** మండలంలోని సచివాలయం జిఎల్ఎం గ్రేడ్ 2 విద్యుత్ శాఖ సిబ్బంది ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి కు వినతిపత్రం అందించారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్వసభ సమావేశానికి హాజరై బయటకు వస్తున్న ఎమ్మెల్యేకి సచివాలయంలో జేఎల్ఎంల తమ విధులు రెగ్యులర్ చేయాలని,వారికున్న పలు సమస్యలను పత్రంలో పొందుపరిచి ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డికు సాలువ కప్పి,ఫ్లవర్ బుకే ఇచ్చి సత్కరించారు.

## చందన వెంకటేశ్వర స్వామికి విరాళాలు అందించిన భక్తులు





**ఆత్రేయపురం పెన్ పవర్ జూలై 9**
కోనసీమ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన శ్రీ చందన వెంకటేశ్వర స్వామి అలివేలు మంగ పద్మావతి సమేతంగా కొలువైవున్న వాడపల్లి క్షేత్రానికి తెలుగు రాష్ట్రాల నుండిభక్తులు తరలివస్తున్నారు. మంగళవారం స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులు సోమవారం నిలువెత్తు దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ సన్నిధిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు విరాళాలను సమర్పించారు.
లొల్ల గ్రామానికి చెందిన యర్రంశెట్టి రామకృష్ణ, దుర్గ నాగ లక్ష్మి దంపతులు 10,101రూ,
జంగారెడ్డిగూడెం మండలం సీతంపేట కు చెందిన మోతుకూరి సత్యనారయణ 12,116 రూ,కాకినాడ పట్టణానికి పాలచర్ల పద్మావతి 10,116 రూ, తణుకు పట్టణానికి చెందిన బూరుగుపల్లి తాతారావు వారి కుటుంబ సభ్యులు 25,000 రూ, హైదరాబాద్ మహా నగరానికి చెందిన ఆచంట శ్రీనివాస ప్రభాకర్ 10,116 రూ,భీమవరం పట్టణానికి చెందిన ఇనపకుర్తి నరసింహారావు 10,116 రూ,తణుకు మండలం కోమరవరం గ్రామానికి చెందిన పోతురెడ్డి సుధీర్ కుమార్ దేవి సాయి కుమారి 53,116 రూపాయలు విరాళంగా సమర్పించారు. వీరిని ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వచనాలు అందించగా, ఆలయ సిబ్బంది స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు.

## నగర సిఐటియు కన్వీనర్ గా మలక వెంకట రమణ



**కాకినాడ. పెన్ పవర్ జులై 9 :**సీఐటీయూ నగర నూతన సమన్వయ కమిటీ ఏర్పాటు లో భాగంగా మలక వెంకట రమణ కన్వీనర్ గా నియమించారు. పలివెల వీరబాబు, దుంపల ప్రసాద్, ఎం. రమణమ్మ, ఎంకె జ్యోతి, భారతి లు సహాయ కన్వీనర్ లు గా అంగన్వాడీ నీరజ, రామలక్ష్మి, ఆశా పద్మ, మెడికల్ రిప్స్ స్వామి, సత్య శ్రీనివాస్, జిజిహెచ్ శానిటేషన్ సిహెచ్. విజయ్ కుమార్, ఎం. రవి, ఆర్. తలుపులమ్మ, జిజిహెచ్ మెస్ ఎ. ఏడుకొండలు, పోర్ట్ సర్వే అండ్ టాలీ సూర్యారావు, మున్సిపల్ డ్రైవర్స్ ఎం . సూర్యప్రకాష్, క్లాప్ వాహన డ్రైవర్స్ సంతోష్, ఇస్మాయిల్, తదితరులతో మరికొన్ని సంఘాల నుండి కో ఆప్షన్ సభ్యులతో నూతన కమిటీ ఏర్పడింది. ఎం. రమణమ్మ వందన సమర్పణ చేశారు. విశాఖ ఉక్కు సహా ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, మందులు వైద్య పరికరాలపై జి.ఎస్.టి. పూర్తిగా తొలగించాలని, నిత్యావసర వస్తువుల ధరలు, పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు అదుపులో ఉంచాలని, జిజిహెచ్ లో అక్రమంగా తొలగించిన అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను గౌరవ హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం విధుల్లోకి తీసుకోవాలని, అంగన్వాడీ, ఆశా తదితర స్కీం వర్కర్స్ ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ప్రభుత్వ శాఖల్లో కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని తదితర 18 తీర్మానాలు చేసారు.

## ఉచిత ఇసుకతో కార్మిక వర్గానికి ఉపాధి

● టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దాసు

**కాకినాడ, పెన్ పవర్ జులై 9:** టీడీపీ, బీజేపీ, జనసేన ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో భాగంగా ఉచిత ఇసుక పథకానికి శ్రీకారం చుట్టడం ద్వారా భవన నిర్మాణ కార్మిక రంగానికి ఎంతో ఉపాధి కలుగుతుందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి ఏసు దాసు అన్నారు. ఇసుక గత వైసీపీ ప్రభుత్వంలో అమ్ముకొని ఆ నాయకులే బాగుపడ్డారే తప్పా భవన నిర్మాణ కార్మికులకు ఎటువంటి లాభం చేకూర్చలేదని ఆయన పేర్కొన్నారు. ఏసు దాసు మంగళవారం తన కార్యాలయంలో కలిసిన విలేకరులతో ఉచిత ఇసుక పథకం తీరుపై మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఇసుక అవినీతి జరిగిందని తద్వారా ఆ నాయకులు ఇసుక అక్రమాలు చేసి కోట్లకు పడగలెత్తి భవన నిర్మాణ కార్మికుల పొట్టకొట్టడంతో ఉపాధి లేక వారు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటనలు రాష్ట్రంలో అనేక ఉన్నాయన్నారు. ఇసుక అక్రమాలను అరికట్టి భవన నిర్మాణ రంగానికి ఊతం కల్పించాలని లక్ష్యంతో తమ టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు అందులో భాగంగా సోమవారం ఈ కార్యక్రమాన్ని ద్వారా ఎంతో మంది భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి కలిగి వారికి జీవనానికి ఆసరాగా ఉంటుందన్నారు. ఇసుక అక్రమ విక్రయాలు చేసి ఉచిత



ఇసుక పథకంపై గగ్గోలు పెట్టడం వైసీపీ నాయకుల దివాలా కోరుతనానికి నిదర్శనమన్నారు. ఉచిత ఇసుక పథక హామీ నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు దాసు ధన్యవాదాలు తెలిపారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com